ప్రజాశక్తి
మంగళవారం 8 అక్టోబర్ 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ప్రభుత్వ రంగ పరిరక్షణకు ఏచూరి ఎనలేని కృషి

◆ విశాఖతో ఆయనకు విడదీయరాని అనుబంధం

◆ సీతారాం ఏచూరి స్మారక భవన నిర్మాణ పనులు ప్రారంభంలో వి.శ్రీనివాసరావు

సీతారాం ఏచూరికి నివాళ్లర్పిస్తున్న వి.శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) విశాఖ జిల్లాలో ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రైవేటుపరం కాకుండా కాపాడేందుకు జరిగిన పోరాటాల్లో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. మద్దిలపాలెం కళాభారతి సమీపాన కామ్రేడ్ సీతారాం ఏచూరి స్మారక భవనం (సిపిఎం విశాఖ జిల్లా కార్యాలయం) నిర్మాణ ప్రారంభానికి సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం భవన స్థలంలో ఇటుక, సిమెంటు వేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. అక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ ప్రజా ఉద్యమ కేంద్రంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యాలయాన్ని కామ్రేడ్ సీతారాం ఏచూరి స్మారక భవనం పేరుతో నిర్మించడం అభినందనీయమని అన్నారు. విశాఖ జిల్లా ఉద్యమంతో సీతారాం ఏచూరికి ఎంతో అనుబంధం ఉందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్, షిప్‌యార్డ్, బిహెచ్‌పివి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వాలు అమ్మేయడానికి, ప్రైవేటీకరించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తే వాటిని సీతారాం ఏచూరి ఎలా అడ్డుకున్నదీ తెలియజేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ మిగతా 2లో..

ఏచూరి స్మారక భవనానికి విరాళం అందజేస్తున్న అప్పారావు

విశాఖ నగరంలో జరిగిన శాంతి ర్యాలీలో పాల్గొన్న వి.శ్రీనివాసరావు, వామపక్ష పార్టీల నాయకులు

పాలస్తీనాకు అండగా నిలుద్దాం

విశాఖ, అనకాపల్లిల్లో వామపక్షాలు శాంతి ర్యాలీలు వార్తలు 5లో..

జెడ్‌పి సిఇఒగా నారాయణమూర్తి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా పరిషత్ సిఇఒగా పి.నారాయణమూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మొన్నటి వరకు డిఎల్‌డిఒగా ఉన్న నారాయణమూర్తి కాకినాడ జెడ్‌పి సిఇఒ (ఎఫ్‌ఎసి)గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఉద్యోగోన్నతిపై విశాఖపట్నం జెడ్‌పి సిఇఒగా విచ్చేశారు. జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రైల్వే బాక్సింగ్ ఛాంపియన్ షిప్ విజేత ఈస్ట్ కోస్ట్ రైల్వే

▶ వార్త 8లో..

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపండి

▶ వార్త 8లో..

విశాఖ - శ్రీకాకుళం రోడ్డు మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు

▶ వార్త 8లో..

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దు

విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలను ఎవరూ ప్రోత్సహించవద్దని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ హితవు పలికారు. బాల్య వివాహాల చట్టం - 2006 ప్రకారం 18 సంవత్సరాలలోపు ఆడ పిల్లలకు, 21 సంవత్సరాలలోపు మగ పిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా, హాజరైనా నిందితులే అవుతారని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన పిజిఆర్‌ఎస్‌లో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఐసిడిఎస్ పీడీ జయదేవిలతో కలిసి బాల్య వివాహాలపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మిగతా 2లో..

సెయిల్‌లో విలీనం మాత్రమే స్టీల్‌ప్లాంట్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయడం మాత్రమే ప్రస్తుత స్టీల్‌ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారమని సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ సాగి విశ్వనాథరాజు అన్నారు. సోమవారం ఉదయం లాసన్స్ బే కాలనీలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ సమస్యను పరిష్కరించేందుకు సెయిల్‌లో విలీనం చేయాలని ఇప్పటికే కేంద్ర ఉక్కు మంత్రి దృష్టికి తీసుకెళ్లామని, స్టీల్‌ప్లాంట్ సమస్యపై నారా లోకేష్‌తో కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు సమావేశమైనప్పుడు సెయిల్ సభ్యునిగా తనను అక్కడకు ఆహ్వానించారని రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులంతా కలిసి విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని తీర్మానించారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా టన్ను ఉక్కుకు ఉత్పత్తిపై వ్యయం తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో బొగ్గు విషయంలో రూ.1200 కోట్లు అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉత్పత్తికి ఎక్కడా విఘాతం మిగతా 2లో..

ఇసుక సంక్షోభంతో నిర్మాణ రంగం కుదేలు

◆ 'ఉచితం' హామీ ఏమైనట్టు ?

◆ ఉక్కు రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడాలి

◆ శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స

మాట్లాడుతున్న బొత్స

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్రంలో ప్రస్తుతం ఇసుక సంక్షోభం నెలకొందని, నాలుగు నెలలు గడిచినా ప్రభుత్వం ఇప్పటికీ ఇసుక విధానాన్ని సమర్ధవంతంగా అమలు చేయలేకపోతోందని, ఫలితంగా నిర్మాణ రంగం కుదేలైందని శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం సాయంత్రం లాసన్స్ బే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్వాకం వల్ల నిర్మాణ రంగంపై ఆధారపడిన 25 తరగతులవారు ఉపాధి కోల్పోయి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇసుక ఉచితంగా ఇస్తున్నామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నా వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో కంటే ఎక్కువ ధరకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో టన్ను ఇసుకకు రూ.370 సినరేజ్, రూ.100 హ్యాండ్లింగ్ ఛార్జ్, రూ.5 జిఎస్‌టి కలిపి రూ.475 చెల్లిస్తే లారీలో ఇసుక సరఫరా చేసేవారని బొత్స అన్నారు. కూటమి ప్రభుత్వం ఇసుక ఉచితం అని ప్రకటిస్తున్న నేపథ్యంలో సినరేజ్ ఛార్జీలు రూ.3500 తగ్గించి, కనీసంగా 10 టన్నుల ఇసుకను రూ.10 వేలకే మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ రంగ పరిరక్షణకు ఏచూరి ఎనలేని కృషి

సీతారాం ఏచూరి స్మారక భవనం పోరాటాల నిలయంగా మారనుందన్నారు. ప్రజలకు చేరువై విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు, ఎంవిఎస్.శర్మ, విఎస్.పద్మనాభ రాజు మాట్లాడుతూ విశాఖ జిల్లా కార్మికవర్గ ఉద్యమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. షిప్ యార్డు కార్మికుల సహాయంతో జగదాంబ వద్దగల నండూరి ప్రసాదరావు భవన స్థలాన్ని కొనుగోలు చేసుకున్నామని, తర్వాత కాలంలో అక్కడ భవనం నిర్మించగా అది కార్మికవర్గ ఉద్యమ కేంద్రంగా పనిస్తోందని తెలిపారు. డాబాగార్డెన్‌లో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నిర్మించగా అది సాంస్కృతిక ఉద్యమ కేంద్రంగా, వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్య వాదులకు వేదికగా తోడ్పడుతోందని పేర్కొన్నారు. దానికి విశాఖపట్నం ప్రజానీకం తమ ఆర్థిక సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఏచూరి స్మారక భవనాన్ని కూడా పూర్తి చేయడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, కుమార్, బొట్టా ఈశ్వరమ్మ, బి.పద్మ పాల్గొన్నారు.

పలువురు విరాళాల ప్రకటన

సీతారాం ఏచూరి స్మారక భవన నిర్మాణానికి డాక్ యార్డులో పనిచేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన రమణ మొదటి విరాళంగా రూ.50 వేలు అందించారు. అనపర్తి అప్పారావు, వరలక్ష్మి దంపతులు రూ.లక్ష, ఫణి బాబు, సుజాత రూ.50 వేలు ప్రకటించారు. ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి వరప్రసాద్ యూనియన్ తరఫున రూ.5 లక్షలు అందిస్తామని ప్రకటించారు. పీతల అప్పారావు రూ.లక్ష, కె.సన్యాసిరావు (మేస్త్రి) రూ.5000. షిప్ యార్డు మాజీ ఉద్యోగి ప్రసాద్ రూ.50 వేలు, ప్రజాశక్తి ఉద్యోగి సంతోష్, గీతాంజలి దంపతులు రూ.10 వేలు, ఎస్వీ అప్పారావు, పద్మ దంపతులు రూ.10 వేలు, ఆవాజ్ సంఘం నాయకులు అశ్రాఫ్ సంఘం తరఫున రూ.50 వేలు, అశ్రాఫ్ వ్యక్తిగతంగా రూ.50 వేలు ప్రకటించారు. మాజీ డాక్ యార్డ్ ఉద్యోగి గణేష్ రూ.10 వేలు, సిపిఎం మధురవాడ ప్రాంత నాయకురాలు శారద రూ.10 వేలు, స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి రమణ రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దు

సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని, వాటిని ఎవరూ ప్రోత్సహించవద్దని హితవు పలికారు. ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే రెండేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా ఉంటాయన్నారు. నాన్ బెయిల్‌బుల్ కేసు నమోదవుతుందని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

సెయిల్‌లో విలీనం మాత్రమే స్టీల్‌ప్లాంట్ సమస్యకు పరిష్కారం

కలగకుండా ఉద్యమం చేస్తున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీకి అభినందనలు తెలిపారు.

మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలంటే సెయిల్ పాలసీలో స్వల్ప మార్పులు చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా మంగళవారం ఢిల్లీలో స్టీల్ ప్లాంట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రుల మధ్య కీలక సమావేశం జరుగుతుందని ఈ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను తీసేసి అక్కడ రాజధాని భవనాలు నిర్మాణం చేయాలని ఆలోచించిందని స్వయంగా అప్పటి స్టీల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఈ విషయాన్ని వెల్లడించారని అన్నారు. మరో ప్రశ్నకు సమాధానంగా వైసిపి హయాంలో అన్నీ కల్తీ జరిగాయని, సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యులతో సిబిఐ విచారణకు ఆదేశించడం హర్షణీయమని అన్నారు.

5 శాతం రిజర్వేషన్ కల్పించాలని రెల్లి కులస్తుల ర్యాలీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రెల్లిలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ 47వ వార్డు జై ప్రకాష్ నగర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ, అనంతరం అక్కడి నుంచి కలెక్టరేట్ వరకూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర రెల్లి కులాల సంఘం అధ్యక్షులు హరియాల రాముడు మాట్లాడుతూ రెల్లి జాతి వర్గీకరణపై చిన్న చూపు తగదన్నారు. తమ కులంలో విద్యావంతులు అనేక మంది ఉన్నారని తెలిపారు. రిజర్వేషన్ లేక వారు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప చట్ట సభల్లో ఎటువంటి ప్రాధాన్యతా కల్పించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు బంగారి లక్ష్మీనారాయణ, సురిపెల్లి మోహన్‌రావు, సొండి వెంకటరమణ, ఆకుల రాజు, మరియా దాసు, సాయిపల్లి రాజు, బంగారు సురేష్ కుమార్, రవీంద్ర బాబు, మురళి పాల్గొన్నారు.

ఇసుక సంక్షోభంతో నిర్మాణ రంగం కుదేలు

(మొదటి పేజీ తరువాయి..) సామాన్యునికి అందుబాటులోకి తేవాలని అన్నారు. నిత్యావసరాల ధరలు మండుతున్నా ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదని అన్నారు. కిలో కందిపప్పు ధర రూ.155 నుంచి రూ.160, రిఫైండ్ ఆయిల్ లీటర్ రూ.130 నుంచి రూ.140, లీటర్ పామాయిల్ రూ.120, కేజీ బియ్యం ధర రూ.65కు చేరిందని వెల్లడించారు. ప్రతి సరుకు మీద కనీసం రూ.25 నుంచి రూ.30 వరకు ధర పెరిగిందన్న ఆయన ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలని, రవాణా ఛార్జీలు భరించి, టోకు ధరకు ప్రజలకు అందించాలని కోరారు. రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి నిత్యావసరాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలి

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో తమ ప్రభుత్వం కుదరదంటే ఆ ప్రక్రియను నిలిపివేశారని బొత్స అన్నారు. ఇప్పుడు ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్ భాగస్వాములు కాబట్టి వెంటనే ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, ఆ బాధ్యత వారిపై ఉందని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ రాష్ట్ర ప్రజలకు సెంటిమెంట్‌తో కూడినందున దాని ఔన్నత్యాన్ని కాపాడాలని తేల్చి చెప్పారు. మరోవైపు గత మార్చిలో విశాఖ పోర్టులో 25 వేల కిలోల డ్రగ్స్ కంటైనర్‌ను సిబిఐ అధికారులు పట్టుకున్న విషయాన్ని గుర్తు చేసిన ఆయన ఆ కంటైనర్ పురంధేశ్వరి బంధువులదని అప్పట్లో ప్రచారం జరిగిందని ప్రస్తావించారు. గరుడ ఆపరేషన్‌లో భాగంగా వచ్చిన డ్రగ్స్ కంటైనర్ కేసును ఎందుకు తేల్చలేదని ప్రశ్నించారు. డ్రగ్స్ పట్టుబడిన తర్వాత సిబిఐ ఏమైందని నిలదీశారు. దీనిపై సిఎం, డిజిపితో పాటు సిబిఐకి కూడా లేఖ రాస్తామని చెప్పారు. రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వంలోనే భూకేటాయింపు జరిగినా, ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని బొత్స అన్నారు.

నిధి పోర్టల్ ద్వారా ఎపిజిఎల్ఐ సేవలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నిధి పోర్టల్ ద్వారా ఎపిజిఎల్ఐ (ఆంధ్రప్రదేశ్ సాధారణ జీవిత భీమా) సేవలను పొందాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎపిజిఎల్ఐ సంయుక్త సంచాలకులు ఎం.ఝాన్సీలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం కేంద్రంగా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని ప్రభుత్వ ఉద్యోగులకు ఎపిజిఎల్ఐ జీవిత బీమా సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. దానిలో భాగంగా మే నెల 24 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎపిజిఎల్ఐ సేవలు ఆఫ్ లైన్ నుంచి నిధి పోర్టల్‌కు బదలాయింపు జరిగాయని, ఈ విషయాన్ని పాలసీదారులు గుర్తించి సేవలను ఆన్‌లైన్‌లోనే పొందాలని సూచించారు. మే 24 నుంచి నేటి వరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోగల ఎపిజిఎల్ఐ పాలసీదారులకు చెందిన 1,368 పరిణితి, మరణ క్లైములు, 503 ఐడి దరఖాస్తులను ఆమోదించి వారి డిడిఒల నిధి పోర్టల్ లాగిన్‌కు పంపించినట్లు తెలిపారు. డిడిఒలు నిధి పోర్టల్ లాగిన్‌కు వచ్చిన ఆమోదిత క్లెయిమ్‌లు, రుణ చెల్లింపుల కోసం సిఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లు జనరేట్ చేసి, సబ్మిట్ చేయవలసి ఉందని ప్రకటనలో స్పష్టం చేశారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM
O.S.NO.498/2015

Between:
Mohammad Akbar Sharif ...Plaintifff
And:
M.Abdul Hameed (died) and others ....Defendants

To
R-7: Rashida Khateen, D/o M. Abdul Hameed, r/o door no.23-8-12, Hukumba Street, I Town Police Station Area, Visakhapatnam.

NOTICE

Please take notice that the above case stands posted to 23-10-2024 before the above court for your appearance. So, you are hereby required to present before the Honourable Court on **Dt.23-10-2024 at 10.30 A.M** either personally or through your Advocate, failing which the matter will be decided in your absence basing on the available record.

T.V.SRINIVASA RAO,
Advocate,
Vizianagaram.
Ph.no.9440192479

దావా సమన్లు
మహారాజశ్రీ చోడవరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 325 / 2023

బిట్వీన్:
ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి ... వాది
మరియు:
రాయప్రోలు లక్ష్మినారాయణ శ్రీనివాస్ మరి ఒకరు . . . ప్రతివాదులు
టు:
1,2 ప్రతివాదులు:
1. రాయప్రోలు లక్ష్మినారాయణ శ్రీనివాస్ తండ్రి వెంకటేశం,
2. రాయప్రోలు విజయలక్ష్మి భర్త లక్ష్మినారాయణ శ్రీనివాస్
జనయిరువురు ఫ్లాటునెం.6రు, ఫస్టుఫ్లోరు, శ్రీవెంకటేశ్వర రెసిడెన్సీ అపార్టుమెంట్సు గాంధీగ్రామం, చోడవరం మండలం.

యిందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పైనెంబరు దావాలో వాది పేర మీరు వ్రాయించి యిచ్చిన తే:18-10-2021దీ గల క్రియపురోణీ బట్టి రిజిష్టరీ క్రియచీటి వ్రాయుమని పైనెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా **తేది:24-10-2024దీని** వాయిదా అయివున్నది. అందు విషయమై మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడలా, పై కోర్టులో **ఉదయం 10.00 గంటల నుండి 5.00 గంటల** మధ్యలో పై తేదీని స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై తెలియజేసుకోవాల్సిందిగా కోరడమైనది.

చోడవరం
తే:8-10-24
వై.వెంకటరావు
అడ్వకేట్, చోడవరం

బహిరంగ నోటీసు
మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు
ఇ.పి 13/2022 ఇన్ ఓ.యస్. 45/2010

Between :
తెంటు అప్పలనారాయణ (డైడ్) వగైరాలు ...డిక్రీ హోల్డర్‌లు
And :
దొగ్గ సింహాచలం వగైరాలు ....జెడిఆర్‌లు

1. దొగ్గ సింహాచలం, తండ్రి సోమినాయుడు, వయస్సు 55 సం॥లు, డోర్ నెం. 20-116-2, కనకమహాలక్ష్మి నిలయం, చెంగలరాయుడుపేట, విశాఖపట్నం.
2. దొగ్గ పార్వతి, భర్త సింహాచలం, వయస్సు 56 సం॥లు, డోర్ నెం. 20-116-2, కనకమహాలక్ష్మి నిలయం, చెంగలరాయుడుపేట, విశాఖపట్నం.

పై నెంబరు అమలులో డిక్రీ హోల్డర్ అయిన అప్పలనారాయణ (డైడ్) అతని యొక్క వారసులు తెంటు పార్వతి వగైరాలు పై నెంబరు అమలును మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీపైన ఓయస్ 45/2010 దావాలో డిక్రీ కాబడిన ప్రకారము సదరు పైకము రూ. 5,16,242/-లును దాఖలు చేయగా అందున కోర్టువారి ఉత్తర్వులు మేర సి.పి.సి ఆర్డర్ 21 రూలు 22 మరియు ఆర్డరు 21 రూలు 54 ప్రకారము నోటీసు జారీ చేసి యున్నందున ఈ బహిరంగ నోటీసు ద్వారా సదరు అమలు **18-10-2024** నాటికి వాయిదా అయి ఉన్నది. కావున పైన పేర్కొన్న అమలులో మీకు వాదన ఉన్న యెడల మీ వ్రాతమూలక స్టేట్‌మెంట్ వగైరాలు ఉన్న యెడల వాటితో సహ పై వాయిదా తేదీన, సదరు కోర్టులో వ్యక్తిగతముగా గాని లేదా తమ న్యాయవాది ద్వారా గాని హాజరై తమ వాదన మరియు లిఖితములను దాఖలు జేయవలసినదిగా మహారాజశ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పై చెప్పబడిన తేదీన హాజరు కాకుండా తప్పిపోయే యెడల మీ పరోక్షమందు పై వాజ్యమును విమర్శ చేసి మహారాజశ్రీ కోర్టువారు తీర్మానించడమగునని కోర్టువారి ఉత్తర్వులు అనుసరించి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఎమ్.బెనర్జీ
ఎడ్వొకేట్, బొబ్బిలి,
విజయనగరం జిల్లా,
సెల్ : 9440592366

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE COURT, AT VIZIANAGARAM
O.S.No.3/2018 I.A.No.979 /2024
I.A.No. 1136 /2024

Between:-
Badipatla Vidya Sagar and another ......Petitioners/Plaintiffs
And
Badipatla Venkata Ramana Murty and 18 others ....Respondents/Defendants/ proposed parties 8 to 19
To
NOTICE THROUGH PAPER PUBLICATION
R.16. Kalukurasa Ramanjaneyulu, S/o late Gangayya, Aged 67 years, Hindu, r/o Door No. 15-105-2, Behind MDO Office, Prakash Nagar, Pendurti Penduri Mandal, Visakhapatnam District
R.17. Siripurapu Pentayya, S/o late Ramayya, Hindu, Aged 50 years, r/o Door No.36-82-26/4, Boosavari Veedhi, Reddi Kancherupalem, Visakhapatnam
R.18. Siripurapu Narayana, S/o Pentayya, Hindu, Aged 30 years, R/o Jnnurm Colony, Kommadi, Visakhapatnam
R.19. Smt.Vegiraju Anuradha, W/o late Narayana Varma Hindu, aged 45 years, R/o Flat No.565, RH Colony, Near Ramalayam, Pothinamallayyapalem, Visakhapatnam-530041.

Take notice that the application to add all of you as necessary parties to the above suit O.S.3/2018 filed by the above petitioners. The Honble court ordered notice in I.A.979/2024 by way of Paper publication to all of you as per orders order dt.25-09- 2024 in I.A.1136/2024 for your appearance and it is posted for hearing at **10.30 a.m. on 17-10-2024** before the Hon'ble Court and If no appearance is made on your behalf by yourself, your pleader or by someone by law authorized to act for you in this matter, it will be heard and decided in your absence.

K.KAMESWARA RAO
ADVOCATE FOR PETITIONERS
Vizianagaram
Cell No.9640014321.

గౌ॥ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విశాఖపట్నం
I.P.No. 21/2022

బిట్వీన్:
డొల్ల ఆగ్నేస్ సుహాసిని (died), ఆకుల రత్నరాజు, తండ్రి ప్రసాదు, వయస్సు 59 పిఠాపురం కోలనీ, కళాభారతి, మద్దిలపాలెం, విశాఖపట్నం. . . . వాది
మరియు:
1. కంచుమోజు రమణమ్మ, భర్త లేటు శ్రీనివాసరావు, డో.నెం. 9-7-1, కృష్ణా టెంపుల్ వెనుక, శివాజీపాలెం, విశాఖపట్నం.
2. రాయిడి వెంకట పైడిరాజు, తండ్రి లేటు అప్పారావు, డో.నెం. 9-1-68, రేసపువాని పాలెం, విశాఖపట్నం.
4. షేక్ మానోవర్, తండ్రి షేక్ సులేమాన్, డో.నెం. 9-6-29/3, వేపచెట్టువీధి, ఎల్.బి.కోలనీ, శివాజీపాలెం, విశాఖపట్నం . . . ప్రతివాదులు

నోటీసు

పైన తెలిపిన 1,2 మరియు 4వ ప్రతివాదులు **తే:21-10-2024దీన ఉదయం 10-30 గం॥కు** గౌ॥ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విశాఖపట్నం వారి కోర్టుతో మీరు కాని మీ తరుపు వకీలు గాని పైన తెలిపిన ఐ.పి.నెం. 21/2022 కేసుకు హాజరుకావలసినదిగా కోరుచున్నాను.

బి.గౌరీశంకరరావు
అడ్వకేటు, విశాఖపట్నం.
సెల్: 9908035527

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P. 18/2024

Between:
Smt. Chintagada Swathi ...Petitioner
And:
Sri Namala Satyanarayana & 3 others ...Respondents

NOTICE

To,
R-1:Sri Namala Satyanarayana, S/o. Nagabhushanam, Hindu, aged 45 years, R/at D.No.34-48-5/4, Kancharapalem, Visakhapatnam-08
R-2: Mrs. Deepthi, W/o. Naresh Kumar, Hindu, aged 40 years, R/at D.No.33-12-54, Narella Koneru, Allipuram, Near Gandhi Temple, Visakhapatnam-04.
R-3: Srimanthula Ramu, S/o. Ramana Murthy,Hindu, aged 48 years, R/at D.No.42-5416/1, Near Thondam Vinayaka Temple, Akkayyapalem, Visakhapatnam-16.
R-4: Srinivasa Murthy, S/o. Rama Rao, Hindu, aged 40 years, R/at D.No.49-58-45, Krishna Towers, Flat No. 201,Seethammadhara, Visakhapatnam

Please take notice that the above named petitioner has instituted the above I.P. against the respondents and the matter stands posted to **17-10-2024** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **17-10-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
SURISETTY SANKAR RAO, Advocate
Visakhapatnam, Cell: 9849321461.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: BHEEMUNIPATNAM
O.S.272/2020

Between:
Matta Venkata Gopalakrishna (died) and others ...Plaintiffs
And:
Konada Danavamma @ Danhalakshmi ...Defendant

SUMMONS

To,**The Defendant:**
Konada Danavamma @ Danhalakshmi,
W/o. Nookaraju,
R/at D.No.20-112-3,
Chengalaraopeta, China Bazar,
Beside Subrahmanyam Doctor Clinic,
Visakhapatnam-530001

The above named plaintiffs have filed the above suit against you for recovery of money on the strength of registered mortgage deed and for other reliefs as prayed in the plaint. The above suit stands posted to **25-10-2024** at **10: 30 A.M.** for your appearance before the Hon'ble Court. You are hereby informed to attend before the above Court on the said date with relevant records either yourself in person or through an Advocate duly instructed by you, failing which the matter will be decided accordingly as per the material available in your absence.

MKS ASSOCIATES
M.S. VENKATESH,
M.K. SRINIVAS &
M. KAUSHIK
Advocates,
Visakhapatnam.

ఊరెళితే సమాచారమివ్వండి : సిఐ

ప్రజాశక్తి -మధురవాడ : దసరా సెలవులకు సొంతూళ్లకు, విహారయాత్రలకు వెళ్లేవారు ముందుగా పోలీసులకు సమాచారమివ్వాలని పిఎం.పాలెం నేరవిభాగపు సిఐ బిఎస్ఎస్ ప్రకాష్ తెలిపారు. స్టేషన్ పరిధిలో ఇటీవల చిల్లర దొంగతనాలు పెరిగిపోయిన నేపథ్యంలో, అటువంటివి పునరావృతం కాకుండా గట్టిపోలీసు నిఘా, భద్రత కల్పించేందుకు ఆస్కారముంటుందన్నారు. సొంతూళ్లకు వెళ్లే వారు ముందుగా ఎలెచ్ఎంఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని పోలీసులకు సమాచారం అందిస్తే ఇంట్లో సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు భద్రత కల్పిస్తామన్నారు. దీనిపై కాలనీల్లోనూ, అపార్ట్‌మెంట్ వాసులకు చైతన్యపరుస్తున్నామన్నారు. సిసి కెమెరాల ఏర్పాటు, భద్రతపై మైక్ ప్రచారం చేస్తున్నామన్నారు. సెలవుల్లో ఊరెళ్లిన వారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా, లాకర్లలో భద్రపరచుకోవాలని, అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు అప్రమత్తతకు ఇరుగుపొరుగువారికి సమాచారమివ్వాలని, ఆభరణాలతో మహిళలు ఒంటరిగా వెళ్లరాదని సూచించారు. అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని 0891 2721333, 9440904314, 8331041672 30 నెంబర్లకు సమాచారం అందించి సహకరించాలని సిఐ కోరారు.

సెల్లార్‌లో డిజిటలైజేషన్ గది వద్దు

ప్రజాశక్తి- లీగల్ రిపోర్టర్: విశాఖ కోర్టు సముదాయంలో గతేడాది ప్రారంభించిన 10 కోర్టుల నూతన భవనం సెల్లార్ పార్కింగ్ ద్వారం వద్ద వాహనాలు ఆటంకం కలిగించేలా డిజిటలైజేషన్ గదిని నిర్మించడంపై న్యాయవాదుల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. సోమవారం అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నూతన కోర్టు కాంప్లెక్స్ సెల్లార్లో పార్కింగ్ ప్లేస్ డ్రైవ్ వేక్ ఆటంక పరుస్తూ ఎటువంటి నిర్మాణం చేయరాదని, దీనిపై ఎపి హైకోర్టు దృష్టికి తగు చర్యలు కోసం తీసుకెళ్లాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో సంఘం అధ్యక్షులు బెవర సత్యనారాయణ,ప్రధానకార్యదర్శి దంత నరేష్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో టీ దుకాణం దగ్ధం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో టీ దుకాణం నిర్వహిస్తున్న తాటాకు పాక దగ్ధమైంది. బాధితులు మిత్తిపాటి కోటి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో రోజువారీ లాగే గారెలు, బజ్జీలు వేయడానికి గ్యాస్ స్టవ్ వెలిగించి నూనె కాస్తుండగా ఒక్కసారి గ్యాస్ బండ నుంచి మంటలు వచ్చి నూనెకు అంటుకున్నాయి. దీంతో మంటలు వ్యాపించడంతో దుకాణంలో ఉన్న కోటితో పాటు కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో పాక పూర్తిగా కాలిబూడిదైంది. చుట్టుపక్కల వారంతా వచ్చి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. పాకలో ఉన్న సామగ్రి మొత్తం కాలి బూడిదయ్యాయి. నిరుపేద అయిన తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోటి కోరుతున్నారు.

సమస్యల పరిష్కారంలో ఆదర్శంగా భీమిలి

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి-ఆనందపురం: గ్రీవెన్స్ సమస్యల పరిష్కారంలో భీమిలి నియోజకవర్గాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలబెడతామనిఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొని, స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతిసోమవారం నియోజకవర్గంలోని ఏదోఒక చోట ఆకస్మికంగా సందర్శించి, గ్రీవెన్స్‌లో పాల్గొంటానన్నారు.ప్రజల అర్జీల పరిష్కారానికి అధికారులు జవాబుదారీగా పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. మండల పరిధిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా అధికారులను సంసిద్ధులను చేస్తానన్నారు. అర్జీల పరిష్కారానికి తాను పర్యవేక్షణ బాధ్యతను స్వీకరిస్తానన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు అఖండ మెజార్టీనిచ్చి గెలిపించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్‌లో అన్ సర్వేడ్ భూసమస్య పరిష్కరించాలని, పిహెచ్‌సిని సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేయాలని, అన్నక్యాంటీన్ ఏర్పాటుచేయాలని తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు కోరారు.. కార్యక్రమంలో ఎంపిడిఒ డాక్టర్ వి. జానకి, తహశీల్దార్ శ్యాంప్రసాద్, ఎంపిపి మజ్జి శారద ప్రియాంక, కూటమి నాయకులు పంచకర్ల సందీప్, కె.రామానాయుడు, గాడు వెంకటప్పడు, నాగోతి నాగమణి పాల్గొన్నారు.

మాంసం వ్యర్థాలతో ఇబ్బందులు

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం నుండి తగరపువలస పోవు రహదారికి ఆనుకుని ఉన్న మండలంలోని రేవిడి పంచాయతీ యాన్నాద్రి చెరువు గట్టుపై రేవిడి, వెంకటాపురం. భీమిలి మండలం మజ్జివలస. తదితర గ్రామాల నుంచి మాంసం దుకాణాల వ్యర్థాలను వేస్తుండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపిటిసి శీర సూరప్పడు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో ఇఒపిఆర్‌డి మీనా కుమారికి ఫిర్యాదు చేశారు. చెరువు గట్టుపై మాంసం వ్యర్థాలతో వర్షాలు కురిసినప్పుడు చెరువు నీరు కలుషితమౌతోందని, దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

భూఆక్రమణపై దళిత రైతుల ఫిర్యాదు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని కుసులువాడ పంచాయతీ సర్వే నెంబరు 248లో ఆరుగురు దళిత రైతులకు చెందిన 15 ఎకరాల భూమిలో కొంతమంది హెచ్చరిక బోర్డులు పెట్టడంపై వారంతా ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 1998లో తమకు కేటాయించిన భూమిలో జీడి, మామిడి తోటలను పెంచి పాతికేళ్లగా జీవనోపాధి పొందుతున్నామని బాధిత దళిత రైతులు రవ్వ రామాయమ్మ, బొంచు అప్పయ్యమ్మ, కాకర వీరమ్మ, కుడితి కనకం, రవ్వ అప్పలనారాయణ, రవ్వ అప్పన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోట ఫలసాయం బాగాలేసేందున, తోటలను తొలగించి కొత్త మొక్కలు వేసేందుకు చదును చేస్తున్న పరిస్థితుల్లో కొంతమంది తప్పుడు ఆరోపణలతో ఆటంకం కల్పిస్తున్నారన్నారు. దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. తమకు పొజిషన్ ఇచ్చిన భూమికి డిపట్టాలు మంజూరు చేయాలని కోరారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి -భీమునిపట్నం: జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో నాలుగు అర్జీలు వచ్చాయి. జెడ్‌సి పిల్లి ప్రేమ ప్రసన్నవాణి పాల్గొని, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రెండు, పట్టణ ప్రణాళిక, యుసిడి విభాగాలకు సంబంధించి చెరొక అర్జీలను స్వీకరించారు. ఆయా అర్జీలను తగు చర్యలకు సంబంధిత అధికారులకు పంపించినట్లు జెడ్‌సి తెలిపారు

సీతమ్మధార : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐదు అర్జీలు వచ్చినట్లు అర్బన్ తహశీల్దార్ రమేష్ తెలిపారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు రిఫర్ చేశామన్నారు.కార్యక్రమంలో ఆర్ఐ సీనియర్ అసిస్టెంట్, విఆర్ఒలు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి మూడో జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదిక పరిష్కారంలో భాగంగా నాలుగు అర్జీలు వచ్చినట్లు జోనల్ కమిషనర్ శివప్రసాదరావు తెలిపారు. శానిటేషన్ విభాగానికి రెండు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగానికి సంబంధించి చెరో అర్జీ వచ్చాయన్నారు.

ఆనందపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో 53 ఫిర్యాదులు అందినట్లు ఎంపిడిఒ డాక్టర్ వి. జానకి తెలిపారు. రెవెన్యూశాఖకు సంబంధించి 30, పంచాయతీ రాజ్ 18, విద్యుత్ శాఖకు 3, విద్యాశాఖకు సంబంధించి రెండు అర్జీలు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో మహిళ మృతి

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లికి చెందిన ఎ.లక్ష్మీ నారాయణమ్మ (58) సోమవారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. నక్కపల్లి ఉపమాక రోడ్డులో కిరాణా షాప్ నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణమ్మ, సోమవారం ఉదయం షాపు తెరిచి, లోపలికి వెళ్తూ ఐరన్ డోర్‌ను పట్టుకోవడంతో విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. మృతురాలి కుమారుడు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పలు చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-సీతమ్మధార : పలు చోరీ కేసుల్లో నిందితుడిని ద్వారక క్రైం పోలీసులు అరెస్టు చేసినట్లు క్రైం ఎడిసిపి మోహనరావు తెలిపారు. సోమవారం ద్వారక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాజు అనే వ్యక్తి తన బైక్ పోయిందని ఇచ్చిన ఫిర్యాదుతో ద్వారకా పోలీస్‌స్టేషన్ పోలీసులు దర్యాప్తు నిర్వహించగా, రాయుడు నరసింహమూర్తి అనే నిందితుడిని సీతంపేటలో పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడిని విచారించగా పలుస్టేషన్ల పరిధిలో వాహనాలను చోరీ చేసినట్లు గుర్తించారు. నిందితుడు నుంచి రూ.4.20లక్షల విలువైన నాలుగు ఆటోలు, టూవీలర్స్, ఇతర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో జెసిపి వెంకటరావు, సిఐ రామారావు, ఎస్ఐలు రాజు, సునీల్ సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగో పట్టణ క్రైం స్టేషన్ సందర్శన

నాలుగో పట్టణ క్రైం పోలీస్‌స్టేషన్‌ను ఎడిసిపి మోహనరావు సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ భవనం చిన్నదిగా ఉండడంతో సేవలకు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తేగా, ఉన్నతాధికారులకు నివేదించి తగు చర్యలు తీసుకుంటానని భరోసానిచ్చారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో నిందితులకు జరిమానా

ప్రజాశక్తి -మధురవాడ : మద్యం మత్తులో వాహనాలను నడిపి పట్టుబడిన కేసుల్లో నిందితులకు జరిమానా విధించారని పిఎం.పాలెం ట్రాఫిక్ ఎస్ఐ జి.ప్రసాద్ తెలిపారు. వివరాలివి.. ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 16 మందిని రెండవ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరచగా, ఒక్కరికిరూ.వెయ్యి చొప్పున అపరాధ రుసుంవిధించారన్నారు.

హత్య కేసులో నిందితుడికి రిమాండ్

ప్రజాశక్తి -ములగాడ: ఆస్తి తగాదాల నేపథ్యంలోనే మల్కాపురంలో హత్య జరిగిందని స్థానిక సిఐ విద్యాసాగర్ వెల్లడించారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మల్కాపురంలో నివాసం ఉన్న సింహాచలం, వాసు, గోపి ముగ్గురు అన్నదమ్ములు కాగా, ఈమె సోదరి వరలక్ష్మి మరణించడంతో కుటుంబీకులందరూ పెద్దకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొద్దిపాటి వివాదం తీవ్రమై, చివరకు సింహాచలం మొదటి భార్య కూతురు పవన్‌సాయిని పిలిపించి వాసుపై దాడి చేసేలా వ్యవహరించారన్నారు. వాసుపై పవన్ సాయి పిడిగుద్దులతో దాడి చేయడతోపాటు గోడకేసి కొట్టడంతో చనిపోయాడన్నారు. అందని ఫిర్యాదు మేరకు విచారణ అనంతరం నిందితుడు పవన్‌సాయిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

పోలీసులతో దొంగాట!

- ఆడబిడ్డను బంధువులకు ఇచ్చేసి, కుక్క ఎత్తుకుపోయిందని డ్రామా
- మూడు గంటల్లోనే కేసును ఛేదించిన ఆరిలోవ పోలీసులు

కన్నవారింటికి చేరిన పసికందు

ప్రజాశక్తి - ఆరిలోవ: రెండవ కాన్పులోనూ పుట్టిన ఆడబిడ్డను భారంగా భావించిన వారు 18రోజుల పసికందును బంధువులకు ఇచ్చే(అమ్మే?)శారు. రాత్రివేళ కుక్క ఎత్తుకుపోయిందని డ్రామాకు తెరదీసి పోలీసులతో సహ అందరినీ పరుగులెత్తించారు. అందిన సమాచారంతో సిపి శంకబ్రత బాగ్చీ, ఎసిపి రాంబాబు ఆదేశాలతో ఆరిలోవ సిఐ గోవిందరావు, ఎస్ఐలు రామదాసు, కృష్ణ రంగంలోకి దిగి కేసును మూడు గంటల్లోనే ఛేదించారు. పసికందును తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. పోలీసుల విచారణలో పసిబిడ్డ అమ్మమ్మే దీనంతటికీ సూత్ర, పాత్రధారిగా గుర్తించారు. సోమవారం ఆరిలోవ సిఐ గోవిందరావు వెల్లడించిన వివరాలివి.కేంద్రకారాగారం ఎదురుగా ఉన్న రామకృష్ణాపురంలో ముప్వల శ్రీనివాస్, మంగ దంపతుల కుమార్తె డొక్క చంటి భవానిని, అనకాపల్లి జిల్లా నాగులపల్లి గ్రామానికి చెందిన డొక్క శివతో 2021లో వివాహం జరిగింది. వీరికి ఇప్పటికే ఒక ఆడపిల్ల ఉంది. రెండోకాన్పు కోసం పుట్టింటికి వచ్చిన భవానీ 18 రోజుల క్రితం మరో ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఇద్దరూ ఆడబిడ్డలే కావడంతో వారిపోషణను భారంగా భావించి, పిల్లలు లేని కశింకోట మండలం ఎఎస్ పేటకు చెందిన కొల్లా నాగఅప్పారావు దంపతులకు ఆదివారం అర్ధరాత్రి 2 గంటలకు భవాని తల్లి ముప్వల మంగ పసికందును అప్పగించింది. అయితే ఈ వ్యవహారం బయటకు తెలియనీయకుండా ఉండేందుకు, పసికందును కుక్క ఎత్తుకుపోతుందని డ్రామాకు తెరదీశారు. మంగ కేకలతో రాత్రివేళలోనూ స్థానికులు అక్కడకు చేరి చుట్టు పక్కల వెతికారు. పోలీసులకు సమాచారమివ్వడంతో వారు సైతం పసికందు ఆచూకీ కోసం గాలించారు. ఎక్కడో అనుమానం వచ్చిన పోలీసులు బాలింత భవానీ, ఆమె తల్లి మంగను వేర్వేరుగా విచారించడంతో అసలు వాస్తవం బయటపడింది. బిడ్డను భారంగా భావించి బంధువులకు ఇచ్చేసినట్లు అంగీకరించడంతో నాగఅప్పారావు దంపతుల నుంచి పసికందును తీసుకువచ్చి కన్నతల్లికి అప్పగించారు. దీనిపై మరింత దర్యాప్తు చేయాల్సి ఉందని సిఐ గోవిందరావు తెలిపారు. దొంగనాటకంతో అర్ధరాత్రి వేళ పోలీసులతో పాటు స్థానికులను గందరగోళానికి గురిచేసి పరుగులెత్తించిన వ్యవహారంపై పోలీసులు ఎటువంటి కేసు నమోదు చేయలేదు. బంధువులకు ఇచ్చేశామని పసికందు అమ్మమ్మ అంటున్నా, డబ్బులకు అమ్మేసి ఉంటుందనే అనుమానాలు లేకపోలేదు. మానవతాదృక్పథంతో వదిలేశామని పోలీసులు అంటున్న నేపథ్యంలో ఈ వ్యవహారం ఇంతటితో ముగిసినట్టేనని భావిస్తున్నారు.

సామాజిక స్థలం కబ్జాపై ఫిర్యాదు

ప్రజాశక్తి -గాజువాక: జివిఎంసి 69వ వార్డు షీలానగర్‌లో ప్రభుత్వ స్థలం కబ్జాపై వార్డు నివాస నాయకులు త్రినాథస్వామి, కె.కిరీటం, సోమవారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వివరాలివి.

1980లో బిహెచ్‌పివి యాజమాన్యం,కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఉమ్మడిగా ఉద్యోగులు, కార్మికులకు కేటాయించిన స్థలంలో కొంతభాగాన్ని 1997లో మంచినీటి సౌకర్యం కల్పనకు గాజువాక మున్సిపాలిటీకి కేటాయించారు.. ఆ స్థలానికి ప్రహరీ నిర్మించి, గేటు కూడా ఏర్పాటు చేయడంతోపాటు జివిఎంసి స్థలంగా బోర్డు కూడా పెట్టారు. అయితే కొంతమంది ఆక్రమణదారులు ఆ గేటును విరగ్గొట్టి, జివిఎంసి బోర్డును తీసేసి తమపేరిట సొంతబోర్డును పెట్టుకున్నారని వార్డు నివాసిత నేతలు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గాజువాక జెడ్‌సికి రెండుసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి, దినిపై విచారణ జరిపించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవడంతోపాటు ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణీ

బట్టలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు.

ప్రజాశక్తి -గాజువాక : నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న పని వెలకట్టలేనిదని స్థానిక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. సోమవారం గాజువాక జోనల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు రామారావు, రౌత్ శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, గాజువాక జోనల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, ఎఎంహెచ్ఒ డాక్టర్ ఎస్. కిరణ్‌కుమార్ వివిధ విభాగాల అధిపతులు శానిటరీ సూపర్వైజర్ బివి. రామా రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వంద పశువులకు టీకాలు

పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్యసిబ్బంది

ప్రజాశక్తి -తగరపువలస: జివిఎంసి నాలుగో వార్డు కాపులుప్పాడ గ్రామంలో సోమవారం భీమిలి మండలం, ఆర్.తాళ్ళ వలస ప్రభుత్వ పశువైద్య శాల ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి డాక్టర్ ఎస్‌జి ప్రశాంతి, సిబ్బంది పాల్గొని సుమారు 100 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాడి రైతులకు సూచనలు చేశారు.

బతుకమ్మ సందడి

ప్రజాశక్తి-ఉక్కునగరం : బతుకమ్మ సంబరాలలో భాగంగా సోమవారం ఐదోరోజున ఉక్కునగరంలోని ఆంధ్రకేసరి కళాక్షేత్రంలో ఆట,పాటలతో మహిళలు సందడి చేసారు. తెలంగాణ ఉక్కు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తెలుత ఉక్కు జనరల్ మేనేజర్లు బాల కుమార్, రవి శేఖర్, ఎన్ .వీరేశం, కోటేశ్వరరావు ఎన్.కుమారస్వామి జ్యోతి ప్రజ్వలన చేశారు. సంఘం అధ్యక్షులు ఎన్. కుమారస్వామి అధ్యక్షతన మహిళలు, పిల్లలు సంప్రదాయబద్ధంగా ఆట, పాటలతో సందడి చేసారు. సంఘంప్రధాన కార్యదర్శి జి.ఆనంద్, బి. వెంకటేశ్వర్లు , ఎన్ .నర్సింగరావు , టి.ప్రభాకర్ , ఎం కె వి ఆర్ మోహన్‌రావు , ఎం. వేణుగోపాల్ , తాండ్ర కనకరాజు, సిహెచ్ రవి కుమార్, వేణుగోపాల్ , ఎం చంద్రశేఖర్, జి .మల్లేశం , శంకర్, చంద్ర కిరణ్, బలరాం, పర మేష్ పాల్గొన్నారు.

మురళీధర్‌కు అభినందన

ప్రజాశక్తి -ఉక్కునగరం : కూర్మన్నపాలెం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎ.మురళీధర్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి లయన్స్ ప్రెసిడెన్షియల్ మెడల్, విశాఖ పట్నం లయన్స్ క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ మెంబర్‌షిప్ గ్రోత్ అవార్డు అందుకున్న సందర్భంగా కాలనీ వాసులు, లయన్స్ క్లబ్ సభ్యులు ఆయనను అభినందించారు. . మురళీధర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-పద్మనాభం: జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో 'మీకు తెలుసా' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొట్నూరు గ్రామంలో సోమవారం హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్కీమ్ సిఎల్‌డబ్ల్యు లింక్ వర్కర్ ఎం.జ్యోతి మాట్లాడుతూ హెచ్ఐవి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎయిడ్స్ రోగుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఆశాలు సంతోషి, నారాయణమ్మ, అంగన్వాడీ టీచర్ మంగ లక్ష్మి పాల్గొన్నారు.

మధురవాడ సంతను తరలించొద్దు

జివిఎంసి వద్ద ఆందోళన చేస్తున్న సంత వ్యాపారులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : మధురవాడలో తరాలుగా నిర్వహిస్తున్న సంతను తరలించి, తమకు అన్యాయం చేయవద్దని సంత వర్తకులు వేడుకున్నారు. సోమవారం .సిఐటియు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.మధురవాడ వారాంతపు సంతను తరలించి తమ పొట్ట కొట్టొద్దని నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండు వారాలుగా ట్రాఫిక్ పోలీసులు, జివిఎంసి జోనల్ 2 కమిషనర్ వారపుసంతను అడ్డుకుని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే, సంత వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతున్నందున వేరే చోటకు తరలిస్తామని చెపుతున్నారన్నారు. మధురవాడ ప్రాంతంలో సంత ప్రాంతం కంటే, ఇతరచోటనే ట్రాఫిక్ ఇబ్బంది ఎక్కువగా ఉంటుందనీ, సంత నిర్వహణతో ట్రాఫిక్‌కు ఎటువంటి సమస్య తలెత్తకుండా చూసుకుంటామని తాము అంటున్నా, పోలీసు,మున్సిపల్ అధికారులు మొండిగా వ్యవహరిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వారపుసంతల్లో దుకాణాల నిర్వహణతోనే కుటుంబపోషణ సాగిస్తున్న తామంతా సంత లేకుంటే జీవనం కష్టమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణ నిర్వాహకుల్లో మహిళలు,ఒంటరి మహిళలు, వికలాంగులు, వితంతువులు ఉన్నారని, వారికి అండగా నిలవాల్సిన అధికారులు, ఇలా మొండిగా దాడులు చేయడం అన్యాయమని అంటున్నారు. ఈ మేరకు సంఘ పెద్దలు, యూనియన్ నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ, వ్యాపారుల ఉపాధికి నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.రాజ్‌కుమార్, డి. అప్పలరాజు, డి. కొండమ్మ, జి.కిరణ్, ఐఎఫ్ టియు నాయకులు ఎం. లక్ష్మి, ఎం.వెంకటేశ్వర్లు, అరుణ, సంత సంఘం నాయకులు టి.అప్పారావు, కె.లలిత, వి. వెంకటరావు, ఎస్.కె ఫాతిమా, పి. పైడికొండ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణంపై డిఎంహెచ్ఒ సమీక్ష

ప్రజాశక్తి- సీతమ్మధార : మాతృమరణాలకు ఎటువంటి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం డాక్టర్.పి.జగదీశ్వర రావు ఆదేశించారు. సోమవారం డిఎంహెచ్ఒ కార్యాలయంలో ఇటీవల దుర్గాబజార్ పట్టణ ఆరోగ్యకేంద్రం పరిధిలో జరిగిన మాతృమరణంపై సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్షించి, స్పష్టమైన సూచనలు చేశారు. దుర్గాబజార్ యుపిహెచ్‌సిలో మాతృమరణంపై సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందిని ప్రశ్నించారు. మున్ముందు మాతృ మరణాలు జరగడానికి వీలులేదని, ఎఎన్ఎంలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

గర్భిణుల ఆరోగ్యపరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని, అస్వస్థతకుగురైతే వెంటనే సంబంధిత వైద్యాధికారి వద్దకు తీసుకెళ్లి తగు వైద్యం అందించాలని ఆదేశించారు. సమావేశంలో డిఎల్‌టిఒ డాక్టర్.పూర్ణేంద్రబాబు, డిసిహెచ్ఎస్ డాక్టర్.శంకర్‌ప్రసాద్, డిఐఒ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిపిఎంఒ బి.ఉమావతి, గైనకాలజిస్టులు ఎస్.షర్మిలకుమారి, శ్రీదేవి, విజిహెచ్. శ్రవణ్, .జివి.గణేష్, కెజిహెచ్ ఎనస్థీషియన్ డాక్టర్ ఎస్‌సిబి.నాయుడు, కెజిహెచ్ బ్లడ్ బ్యాంకు ఎస్.జయదేవి, ఐసిడిఎస్ అధికారి ఐ.మనోరమ, డిపిహెచ్ఎన్ఒ వి.త్రినాధరావు, మెడికల్ ఆఫీసర్ నాగభూషణం, ఎఎన్ఎంలు, ఎపిహెచ్ఎస్‌లు పాల్గొన్నారు.

పలువురు అధికారులు బాధ్యతల స్వీకరణ

ఆర్‌డిఒ సంగీత్‌మాధుర్

ప్రజాశక్తి -భీమునిపట్నం : భీమిలిలో సోమవారం పలువురు అధికారులు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆర్‌డిఒగా కె సంగీత్‌మాధుర్ విధుల్లో చేరారు.డిప్యూటీ కలెక్టర్‌గా శిక్షణ ముగించుకుని, నేరుగా ఆర్‌డిఒగా బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడి ఆర్‌డిఒ ఎస్ భాస్కర రెడ్డిని ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని బదిలీ చేశారు.

అబ్కారీ సిఐ, ఎస్‌ఐల బాధ్యతల స్వీకరణ

నగరంలోని ఎక్సైజ్ డిపో నుంచి బదిలీపై వచ్చిన శ్రీనివాసరావు స్థానిక అబ్కారీ సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సిఐ రామకృష్ణను విజయవాడలోని ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌కు బదిలీ చేశారు. ఎస్ఐలుగా వెంకటరాజు, అనిల్‌కుమార్ విధుల్లో చేరారు

ఇఒపిఆర్‌డిగా రమేష్‌నాయుడు

పరవాడ మండలపరిషత్ కార్యాలయం నుంచి బదిలీపై వచ్చిన రమేష్‌నాయుడు ఇఒపిఆర్‌డిగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన జి.అప్పలరాజు పెందుర్తి మండలానికి బదిలీపై వెళ్లారు.అలాగే వెలుగు ఎపిఎంగా జి.నాగభూషణం విధుల్లో చేరగా, ఇక్కడ పనిచేసిన రంగారావును పరవాడ బదిలీ చేశారు.వెలుగు ఎపిఎంగాఆనందపురం నుంచి బదిలీపై వచ్చిన జి.నాగభూషణం విధుల్లో చేరగా, ఇక్కడి ఎపిఎం రంగారావును పరవాడ బదిలీ చేశారు.

పోలమాంబ ఆలయ ఇఒగా రాజగోపాల్ రెడ్డి

తగరపువలస : సంగివలస, పోలమాంబ ఆలయ ఇఒగా టి రాజగోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ప్రసాద్‌ను బదిలీ చేశారు.

ఎంఆర్‌ఐగా ఉమాదేవి

ఆనందపురం :ఆనందపురం ఎంఆర్‌ఐగా ఉమాదేవి సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. భీమిలి ఆర్‌డిఒ కార్యాలయం నుంచి ఆమె బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంఆర్ఐ మణికంఠ కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. ఎంఆర్ఐ ఉమాదేవికి కార్యాలయ సిబ్బంది స్వాగతించారు.

లాభాల బాటలో మధురవాడ పిఎసిఎస్

మాట్లాడుతున్న పర్సన్ ఇన్‌ఛార్జి రమేష్‌బాబు

ప్రజాశక్తి -మధురవాడ : గడిచిన ఆర్థిక సంవత్సరంలో మధురవాడ పిఎసిఎస్ రూ.38.60లక్షల లాభాలను అర్జించిందని సొసైటీ పర్సన్ ఇంచార్జ్ ఎం రమేష్‌బాబు అన్నారు. సోమవారం పిఎసిఎస్ కార్యాలయం వద్ద 65వ మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిఎసిఎస్‌లో లాకర్ సదుపాయం కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే గంటా ప్రారంభించిన జన ఔషధ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, తక్కువ ధరకే మందులు పొందాలన్నారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న పిఎసిఎస్‌ను క్రెడిట్ సొసైటీగా మార్పుచేయాలన్న ప్రతిపాదనను పరిష్కరించాలని సభ్యులు కోరారు.దీనిపై ఎమ్మెల్యే, డిసిఒ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతా మన్నారు. సమావేశంలో సిఇఒ ఎంఅప్పలరాజు, మాజీ ఉపాధ్యక్షుడు మరుపిళ్ల పైడిరాజు, సభ్యులు పిళ్ల కృష్ణమూర్తిపాత్రుడు, నాగోతి సూర్యప్రకాష్, పోతిన శ్రీనివాసరావు, కుడితి రామారావు, నమ్మి నరసింహులు, దుర్గాసి రాము పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే గంటా ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -భీమునిపట్నం: జివిఎంసి మూడో వార్డు అన్న క్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచిగాను, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో నిర్వాహకులను అభినందించారు.

విమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు

డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు

మాట్లాడుతున్న విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు

ప్రజాశక్తి - ఆరిలోవ : విమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యసేవలు అందిస్తున్నట్లు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. మూడు నెలల్లో ఉచితంగా 1016 ఎండోస్కోపీలు చేశామన్నారు. రాష్ట్రంలో ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీలు చేస్తున్న తొలి ప్రభుత్వ ఆసుపత్రిగా విమ్స్ నిలిచిందన్నారు. విమ్స్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవల వివరాలను మీడియాకు వివరించారు. ఆరిలోవ ప్రాంతానికి చెందిన జగన్నాధరావు(70) బ్రెయిన్‌స్ట్రోక్‌తో పక్షవాతానికి గురికాగా, అతని కుటుంబీకులు నేరుగా విమ్స్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. న్యూరో మెడిసిన్ వైద్యులు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్టు గుర్తించారు. నిరుపేద కుటుంబానికి చెందిన జగన్నాధరావు కోలుకోవడానికి రూ.55వేల విలువ చేసే ఇంజక్షన్ ఉచితంగా ఇచ్చి ఆరోగ్యం కుదుటుపడేలా చేసారు. వారం రోజుల్లోనే పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యారన్నారు.

మూడు గంటల గోల్డెన్ అవర్

బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన వారికి గోల్డెన్ అవర్‌గా మూడు గంటల సమయం ఉంటుందన్నారు. ఆ సమయం లోపల రోగికి సిటి స్కాన్ నిర్వహించి ఇంజక్షన్ చేయటం వలన ప్రాణాపాయం నుంచి బయటపడొచ్చన్నారు. రూ 50వేల ఖర్చుతో కూడుకున్న ఈ ఇంజక్షన్ విమ్స్ ఆసుపత్రిలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు.

6 నెలలో 1016 ఎండోస్కోపీలు

ప్రయివేట్, కార్పొరేట్ ఆసుపత్రిలో రూ.3 వేల నుంచి రూ.30 వేల వరకు ఉండే ఎండోస్కోపీలు, కొలమస్కోపీ, ఈఆర్‌సిపి, ఎండో అల్ట్రా సౌనోగ్రఫీలు విమ్స్ ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీలు రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ లేవని, ఒక్క విమ్స్ ఆసుపత్రిలో చేస్తున్నామన్నారు.

సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీలో అత్యాధునిక సేవలు

సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో లాప్రోస్కోపీ ద్వారా లివర్ అండ్ బిలియరీ ట్రాక్ట సర్జరీలు, స్ప్లినోరినల్ షంట్, లాప్ స్ప్లీనెక్టమీ, గాస్ట్రెక్టమి ఎసోఫేజెక్టమీ, డిస్టల్ పాంక్రియేక్టమీ, లాప్ కొలొరెక్టల్ ఆపరేషన్, దయాఫ్రగ్మటిక్ హెర్నియాస్ వంటి క్లిష్టమైన సర్జరీలను చేస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యసేవలను ఉత్తరాంధ్ర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పాలస్తీనాకు అండగా నిలుద్దాం

విశాఖ, అనకాపల్లిల్లో వామపక్షాలు శాంతి ర్యాలీలు

అమెరికా మద్దతుతో చెలరేగిపోతున్న ఇజ్రాయిల్ దుర్మార్గాలను ఖండిస్తూ.. పాలస్తీనాకు ప్రజలంతా అండగా నిలవాలని వామపక్ష పార్టీల నేతలు పిలుపునిచ్చారు. పాలస్తీనాకు సంఘీభావంగా సోమవారం విశాఖ, అనకాపల్లి జిల్లా కేంద్రాల్లో శాంతి ర్యాలీలు చేపట్టారు.

ప్రజాశక్తి - కలెక్టరేట్

పాలస్తీనాకు సంఘీభావంగా సోమవారం విశాఖలో లలితా జ్యుయలర్స్ నుంచి ఆశీల్ మెట్ట జంక్షన్ వరకు వామపక్షాల ఆధ్వర్యాన శాంతి ప్రదర్శన, అనంతరం మానవహారం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు జరిపి, మారణహోమం సృష్టించి నేటికి సంవత్సరమైనా, ఐక్యరాజ్య సమితి అక్కడ శాంతి నెలకొల్పాలని ఆదేశించినా అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చెలరేగిపోతోందన్నారు. ఇప్పటివరకు మన దేశంలో ఎవరు అధికారంలో ఉన్నా పాలస్తీనాకు మద్దతుగానే ఉన్నారని, చంద్రబాబు మద్దతునిస్తున్న మోడీ తప్ప దేశ, ప్రపంచ వ్యాపితంగా ప్రజలందరూ ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు, జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై.కొండయ్య, ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి ఎస్.గోవిందరాజులు, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి కె.శంకరరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు నాయకులు దేవా, వామపక్ష పార్టీల నాయకులు ఎస్‌కె. రెహమాన్, ఆర్‌కెఎస్‌వి. కుమార్, జివిఎస్‌జె. అచ్యుతరావు, బి.పద్మ, ఎండి.బేగం, రమణి, పుష్పలత, ఎం. మన్మధరావు, పి.చంద్రశేఖర్, సిఎన్.క్షేత్రపాల్, ఎన్.నాగభూషణం, ఎం.శ్రీనివాసరావు, వి.నల్లయ్య పాల్గొన్నారు.

అనకాపల్లిలో సంఘీభావ కార్యక్రమం నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

అనకాపల్లి : పాలస్తీనాలోని గాజాపై ఇజ్రాయెల్ ఆటవిక దాడులు మొదలు పెట్టి ఏడాది అవుతున్న సందర్భంగా తక్షణమే ఈ యుద్ధాన్ని ఆపాలని, కాల్పుల విరమణ జరిపి ఘర్షణలకు స్వస్తి పలకాలని కోరుతూ సోమవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్ హమాస్ దాడికి ప్రతీకార దాడి పేరుతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై విచక్షణారహితంగా క్రూరమైన దాడులకు దిగిందని పేర్కొన్నారు. ఫలితంగా 42 వేల మందికి పైగా పాలస్తీనీయులు మరణించారని వారిలో మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. వాస్తవానికి ఈ సంఖ్య ఆగష్టు 6 నాటికి 85 వేలకు పైగా ఉండవచ్చని ప్రముఖ మెడికల్ జర్నల్ లాన్సింగ్ అంచనా వేసిందన్నారు. సిపిఐ నాయకులు వై.ఎన్. భద్రం మాట్లాడుతూ కాల్పులు విరమణకోసం జరుగుతున్న అర్థవంతమైన అన్ని చర్చలను ఇజ్రాయెల్ తొక్కేస్తూ, మరోవైపు ఏడాది పొడగునా దాడి కొనసాగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అనకాపల్లి మండల కార్యదర్శి గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యన్నారాయణ, అల్లు రాజు, నాయకులు పి.శ్రీనివాసరావు, కె.ఈశ్వరరావు, బుగిడి నూక అప్పారావు, సిపిఐ నాయకులు కోరిబిల్లి శంకరరావు, కొల్లి సత్యారావు, మంద రాము తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎన్‌టిపిసి సిజిఎం సిన్హా

ఎన్‌టిపిసి సింహాద్రిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-పరవాడ : ఎన్టిపిసి సింహాద్రిలో కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ఆక్యుపేషనల్ హెల్త్ చెకప్ క్యాంపును సోమవారం ఏర్పాటు చేశారు. దీనిని సింహాద్రి సీజీఎం సంజయ్ కుమార్ సిన్హా ప్రారంభించారు. జీఎం ప్రశాంత కుమార్ జైన్ కార్మికులకు రెగ్యులర్ హెల్త్ మానిటరింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం దృష్టి, వినికిడి, శ్వాసకోశ పనితీరు, హృదయ ఆరోగ్యం, ఇతర వృత్తిపరమైన ప్రమాదాలకు సంబంధించిన పరీక్షలతో సహా సమగ్ర ఆరోగ్య స్క్రీనింగ్‌ను విశాఖ అపోలో హాస్పిటల్స్ నుండి నిపుణులైన వైద్యులు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం టీఎస్ ఎస్ పద్మప్రియ, హెచ్ఆర్ హెడ్ బిబి.పాత్ర, అన్ని డిపార్ట్‌మెంట్ హెచ్ఓడిలు పాల్గొన్నారు.

జీవిత బీమా ఏజెంట్లకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవిత బీమా ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని, ఐఆర్డిఏ ప్రవేశపెట్టిన ఏజెంట్ల వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని అనకాపల్లి జీవిత బీమా బ్రాంచ్ మేనేజర్ ఉదయ సాగర్‌కు ఏఓఐ యూనియన్ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అనకాపల్లి బ్రాంచ్ అధ్యక్షులు పెంటకోట సైదునాయుడు మాట్లాడుతూ ఐదు లక్షలు ఉన్న గ్రాడ్యూటీని 10 లక్షలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని, ఇన్సూరెన్స్ 70 నుండి 80 ఏళ్లకి పెంచాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి కరణం మాణిక్యరావు, ఉప్పునూరి అప్పారావు, గైపూరి భాస్కర్, కొండలరావు మాట్లాడుతూ ఏజెంట్స్‌కి వ్యతిరేకంగా అమలు చేసిన విధానాలు విరమించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఐతా రాము, మీడియా కన్వీనర్ హనుమంత్, నరాలశెట్టి రామేశరావు, వానపల్లి కన్నారావు, ఉమా, బొద్దపు లోవరాజు, మారాజు, శివ అప్పారావు, కృష్ణమూర్తి, రొంగలి వెంకట్రావు, బొండా నూకరాజు, జగన్, అప్పలనాయుడు నందిని, రాజేశ్వరి, వాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు తీసుకొచ్చిన యాప్‌లు అన్నింటినీ కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, రికార్డు వర్క్ తగ్గించాలని, ఏడు నెలల నుండి ఆరేళ్ల లోపు పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని కోరుతూ సిడిపిఓకి ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ లబ్దిదారుల లిస్టును నమోదుకు పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్లో నమోదు, గర్భిణులు, బాలింతలకి ఎఫ్ఆర్ఎస్ ద్వారా టిహెచ్ఆర్ అందిస్తున్నట్లు చెప్పారు. మళ్లీ 5 రకాల రికార్డులు రాయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం రికార్డులు ఇవ్వలేదని, ఒక్కొక్కరు రూ.1000, రూ.1200 ఖర్చు పెట్టుకొని రికార్డులు కొనుగోలు చేయడం వలన అంగన్వాడీలకి భారంగా మారిందని చెప్పారు. రెండు పనులు చెయ్యడం వలన పనిభారం పెరిగిందన్నారు. కొత్తగా 7 నెలల నుండి ఆరేళ్లలోపు పిల్లలకు ఫోటోలు తీసి ఫుడ్ ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ఇలా రకరకాల పనుల వలన ప్రీస్కూల్ దెబ్బతింటుందని పేర్కొన్నారు. 42రోజుల సమ్మె కాలంలో అంగీకరించిన విధంగా అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్ మార్పు చేయాలని, రికార్డు వర్క్ తగ్గించాలని, పిల్లలకు ఫోటోలు తీయాలనే నిబంధన తొలగించాలని, ప్రీస్కూల్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి కె.తనూజ, జ్యోతి, వరలక్ష్మి, శ్యామల, దివ్య తదితరులు పాల్గొన్నారు.

సిడిపిఓకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

ప్రజల అర్జీలు స్వీకరించి వారి సమస్యలు వింటున్న కలెక్టర్ తదితరులు

అర్జీలపై సత్వరమే చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రజలు అందజేసే అర్జీలపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతో పాటు జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 232 అర్జీలు అందజేసారు. కార్యక్రమంలో పిడి హౌసింగు శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఎఇగా సాయికిరణ్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక జల వనరుల శాఖ ఎఇగా ఎస్.సాయికిరణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయనగరం జిల్లా నెలిమర్ల సెక్షన్ హైడ్రాలజీ డిపార్ట్మెంట్లో ఏఈగా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జి.రామలక్ష్మణ విజయనగరం టిఆర్‌టిఎస్ విభాగానికి ఏఈగా బదిలీపై వెళ్లారు.

మండల ఇంజనీరింగ్ ఆఫీసర్‌గా హారిణి

మండల ఇంజనీరింగ్ ఆఫీసర్‌గా పి.హరిణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె పరవాడ మండలంలో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎం.అర్జున అప్పారావు విజయనగరం జిల్లా నెల్లిమర్ల డిఈగా ప్రమోషన్‌పై వెళ్లారు.

సమస్యలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఎలమంచిలి నియోజకవర్గంలో సమస్యలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అచ్యుతాపురంలోని తన స్వగృహంలో సోమవారం నియోజకవర్గస్థాయి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. కొన్ని విషయాలపై కూలంకషంగా చర్చించారు. పరిసరాల పరిశుభ్రత, మురుగు కాలువల పూడికతీత, రహదారులు, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటే కార్యక్రమం వంటి వాటిని చేపట్టాలని అధికారులకు సూచించారు.

బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ విజేత విశాఖ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న రిటైర్డ్ జడ్జి పైలా సన్నిబాబు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : 9వ ఆంధ్ర రాష్ట్ర జూనియర్ అండర్-19 బాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విశాఖ బాలురు, బాలికల జట్టు విజేతలుగా నిలిచాయి. విశాఖ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలం నునపర్తి గ్రామంలో శ్రీరామబాల్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆవరణలో మూడు రోజులపాటు ఈ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. 13 ఉమ్మడి జిల్లాల నుంచి జట్టు వచ్చాయి. బాలుర విభాగంలో శ్రీకాకుళం జట్టుపై విశాఖ జిల్లా జట్టు, బాలికల విభాగంలో తూర్పుగోదావరి జిల్లా జట్టుపై విశాఖ జిల్లా జట్టు గెలుపొందారు. డిసెంబర్ నెలలో జరిగే జాతీయస్థాయి పోటీలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ జట్టును ఏపీ రాష్ట్ర సంఘ కార్యదర్శి ఆర్.వెంకట్రావు ప్రకటించారు. ఈ పోటీలలో విజేతలకు స్పెషల్ మెట్రోపాలిటన్ రిటైర్డ్ జడ్జి పైలా సన్నిబాబు, ఉత్తరాంధ్ర బీసీ సంఘం అధ్యక్షులు నరవ రాంబాబు, బాల్ బ్యాడ్మింటన్ అఖిలభారత సమాఖ్య జనరల్ సెక్రటరీ వై రాజారావు, రాష్ట్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులు వై.విజయ్ శంకర్ రెడ్డి, ఆర్ వెంకట్రావు చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా పోటీల ప్రాంగణాన్ని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సందర్శించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ ఆర్‌వివి నగేష్, పరవాడ మాజీ ఎంపిపి మనవరపు అప్పలనాయుడు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. ప్రభుజీ, ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపూడి శంకర్రావు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు మురళి ఎంపిక

రాష్ట్ర హోంశాఖ మంత్రి అనితతో జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన జట్టు, గట్ట మురళి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు అచ్యుతాపురం మండలం మార్టూరు గ్రామానికి చెందిన గట్ట మురళి ఎంపికయ్యారు. సీబీఎస్ఈ సౌత్ జోన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్ రాష్ట్రాలకు సంబంధించి అండర్-19 విభాగంలో హైదరాబాద్ మియాపూర్‌లో సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు జరిగిన అంతర్ రాష్ట్రా స్థాయి పోటీలలో మురళి బృందం రాణించింది. ఆ పోటీలలో రాణించిన మురళిని ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ మోడీ నగర్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక చేశారు. మురళి బృందాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అభినందించారు. మురళి ఎంపిక పట్ల మార్టూరు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలి

- రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- వ్యకాస ఆధ్వర్యాన రైతుల నిరసన

ప్రజాశక్తి- దేవరాపల్లి : జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలని, రైతుల నుండి జీడి పిక్కలను రైతు సేవా కేంద్రాలు ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన సోమవారం దేవరాపల్లి మండలంలోని జీడి రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలోని దేవరాపల్లి, చీడికాడ, మాడుగుల, రావికమతం, రోలుగుంట, నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, కోటవురట్ల మండలాలతో పాటు పలు మండలాల్లో గిరిజనులు, పేదలు జీడి పంటపైనే ప్రధానంగా ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రతి ఏటా పంట చేతికి వచ్చే సమయానికి తెగుళ్లు బారిన పడి పంట దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. వీరికి ప్రభుత్వం నుండి ఎటువంటి పరిహారం చెల్లించడం లేదన్నారు. కొద్ది మేరకు పండిన పిక్కలకు గిట్టుబాటు ధర లేక దళారీల చేతుల్లో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018-19 సీజన్లో 80 కేజీల బస్తాకు రూ.12 వేలు ధర పలకగా, ఆ తరువాత కాలంలో రూ.8వేలు అంత కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీడి పప్పు ధర మాత్రం రోజు రోజుకు పెరుగుతోందన్నారు. అందువల్ల 80 కేజీల జీడి పిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. స్థానికంగా పండించిన పిక్కలను కొనుగోలు చేసిన తర్వాతే విదేశీ పిక్కల దిగుమతులకు ప్రభుత్వ అనుమతి ఇవ్వాలని, జీడి పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలని, జీడి పంటలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం జీడితోట అభివృద్ధికి మూడేళ్లకు రూ.94 వేలు రైతులకు అందించాలని, బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇవ్వాలని, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ డిమాండ్లపై జిల్లా వ్యాప్తంగా దశలవారీగా రైతులతో కలిసి ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీడి రైతులు కె.రాముడు, బి.వెంకటరమణ, కాదల దేముడు, కె.గణేష్, పి.శ్రీరామ్, సోముల సత్తిబాబు, తామార్ల భీమరాజు, రైతులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న జీడి రైతులు

ఎంపిడిఒను సత్కరిస్తున్న టిడిపి నేతలు

నూతన ఎంపిడిఒకు సన్మానం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం.విజయలక్ష్మిని టిడిపి మండల నాయకులు సోమవారం సన్మానించారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోకువాడ కోటేశ్వరరావు, బుచ్చయ్యపేట సర్పంచ్ సుంకర లక్ష్మి, వియ్యపు అప్పారావు, మరిసా సతీష్, గొన్నాబత్తుల శ్రీనివాసరావు, సింగంపల్లి రమేష్, ముచ్చకర్ల నాయుడు, ముచ్చకర్ల తాతీలు, పూడి రామారావు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : రాష్ట్రంలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏపీ ప్రభుత్వ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచార్యులు, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని, జీవో నెంబర్ 1207 ద్వారా నియమితులైన వారిని రెగ్యులర్ చేయాలని, నలుగురు ఏఎన్ఎంలకు ఒక హెచ్‌వి, ఒక హెచ్ఎస్ పోస్టు మంజూరు చేయాలని, సచివాలయం ఏఎన్ఎంలను వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షులు కొణతాల సూరి అప్పారావు, కార్యదర్శి సత్యానంద్, పార్వతీశం పాల్గొన్నారు.

టిడిపి నేత రామకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ జన్మదిన వేడుకలు కొట్ని వీధిలోని ఆయన స్వగృహంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు, టిడిపి నాయకులు డాక్టర్ కెకెవి. నారాయణరావు, మాదంశెట్టి నీలబాబు, బోడి వెంకటరావు, పట్టణ బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు, తెలుగు మహిళ నాయకులు కాయల ప్రసన్నలక్ష్మి తదితరులు రామకృష్ణకు శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ఫోటోను బహూకరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడ్డేడ మురళి, మల్ల గణేష్, బుద్ద భువనేశ్వరరావు, విల్లూరి రమణబాబు, బుద్ద లక్ష్మి అప్పారావు, విల్లూరి సత్తిబాబు, సూరిశెట్టి బల్లమ్మ, కాండ్రేగుల ముకుంద, గొంప మహేష్, పిళ్లా తారకేష్, గుర్రాల వాసు, కోట్ని రాంబాబు, పెంటకోట శివరాం, దూలం ప్రసాదు, దాడి వేణు పాల్గొన్నారు.

డైట్‌లో ఎక్యుఎఆర్ విధి విధానాలపై సదస్సు

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక డైట్ కళాశాలలో ఎక్యుఏఆర్ నిబంధనలు, విధివిధానాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ చప్పా రమేష్ హాజరై కళాశాల బోధనా సిబ్బందికి నూతన విద్యావిధానాల, కొత్త ఆవిష్కరణల గురించి వివరించారు. కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికను అందిపుచ్చు కొని విద్యార్థులకు నాణ్యమైన క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల క్వాలిటీ ఎస్యూరెన్స్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎఎస్ఎల్‌కె గోపాలమ్మ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర పాల్గొన్నారు.

రెల్లి సామాజిక తరగతిని ఆదుకుంటాం

ప్రజాశక్తి-అనకాపల్లి : రెల్లి సామాజిక తరగతి వారిని ఆదుకుంటామని రెల్లి మేధావుల సంఘం అధ్యక్షులు బండి ఆది సురేంద్ర, కార్యదర్శి కోన శివ గణేష్, లాయర్ కిరణ్ కుమార్ చెప్పారు. అనకాపల్లి మండలం తుమ్మపాల ఇందిరానగర్ కాలనీలో భారీ వర్షాలకు కూలిపోయిన ఇంటిని సోమవారం వారు పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఇంటి మరమ్మతుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెల్లి కులాలకు ఎక్కడ ఏ కష్టం వచ్చినా రెల్లి మేధావుల సంఘం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన రెల్లి సమితి ఉపాధ్యక్షులు కొన అప్పారావు, ప్రధాన కార్యదర్శి దుర్గేశ్వరరావు, రెల్లి కుల పెద్దలు పాల్గొన్నారు.

వారపు సంతకు దసరా శోభ

పెద్ద మొత్తంలో పెట్టేళ్లు, మేకపోతులు, నాటు కోట్లు కొనుగోలు

ప్రజాశక్తి-కశింకోట

కశింకోట మండలం తాళ్లపాలెంలో సోమవారం జరిగిన వారపు సంతకు దసరా శోభ సంతరించుకుంది. దసరా సందర్భంగా ఈ సంతలో పొట్టేళ్ళు, మేక పోతులు, నాటు కోళ్ల భారీ కొనుగోలు చేశారు. ప్రతి ఏడాది దసరా, సంక్రాతి సమయంలో తాళ్లపాలెం సంతలో వీటి అమ్మకాలు, కొనుగోలు ఎక్కువగా జరుగుతాయి. దసరా నేపథ్యంలో సోమవారం నాటి సంతలో పొట్టేళ్ల రూ.10 వేలు నుండి రూ.25 వేలు వరకు, మేక పోతులు రూ.6 వేలు నుండి రూ.20 వేలు వరకు, నాటు కోళ్ల రూ.500 నుండి రూ.4 వేలు అమ్మకం జరిగింది. కూరగాయలు ధర కూడా భారీగా పెరగడంతో సామాన్యులు ఇబ్బంది పడ్డారు. గతేడాది కంటే ఈ ఏడాది ధరలు బాగా పెరిగాయని పలువురు తెలిపారు.

విక్రయానికి సంతకు తీసుకొచ్చిన పొట్టేళ్లు, మేక పోతులు

పట్టుబడిన గంజాయి, నిందితులతో పోలీసులు

40 కేజీల గంజాయి పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి -దేవరాపల్లి : మండల కేంద్రం సమీపంలోని శ్రీరాంపురం వై జంక్షన్ వద్ద సోమవారం ఉదయం 40 కేజీల గంజాయిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ టి.మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం... ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి శ్రీరామపురం వై జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఒడిశా నుంచి విశాఖపట్నం వైపు వస్తున్న కారును తనిఖీ చేయగా అందులో 40 కేజీలు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. రూ.2 లక్షల విలువైన ఈ గంజాయిని, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన అతుల్ సోనీ, ఒడిశాకు చెందిన మోహన్ బైరాగి, పద్మన్ కిముదులను అరెస్టు చేసి, చోడవరం కోర్టుకు తరలించారు. కార్యక్రమంలో దేవరాపల్లి విఆర్ఒ నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

ప్రజాశక్తి- సబ్బవరం : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లేకుంటే ఉపేక్షించేది లేదని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి బోకం సూర్యకుమారి రామునాయుడు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి జరిగే సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం రంగాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని, ఆ శాఖల అధికారులు తప్పక విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. వివిధ శాఖల వారీగా అభివృద్ధి పనులు, సమస్యలపై సమీక్ష నిర్వహించారు. మైన్స్, అటవీ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ఆయన మండిపడ్డారు. రెవిన్యూ సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఇటీవల బదిలీపై కొత్తగా వచ్చిన వివిధ శాఖల అధికారులను ప్రజాప్రతినిధులకు పరిచయం చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు శరగడం రూపీ లక్ష్మీరాణి, చొక్కాకుల గోవింద్, కూటమి నేతలు సాలాపు వెంకటేశ్వరరావు, బలిరెడ్డి అప్పారావు, శరగడ రాము, టి. శేఖర్, ఎంపీడీఓ పి.పద్మజ, ఇంచార్జి తహసీల్దార్ సిహెచ్.అప్పారావు, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక డిఈఒ కార్యాలయం ముందు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకులు కృష్ణ, సతీష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేసిన 22 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు నేటికీ అమలు పరచలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమగ్ర శిక్ష ఉద్యోగులు కష్టాలు తీరతాయనుకుంటే ఆగస్టు, సెప్టెంబర్ నెల వేతనాలు కూడా విడుదల చేయలేదన్నారు. అధికారులను, విద్యాశాఖ మంత్రిని రాష్ట్ర జేఏసీ నాయకులు ఎన్నోసార్లు కలిసి సమస్యలు వివరించినా కొంచెం సమయం తీసుకుని న్యాయం చేస్తానని చెబుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. పండగ పూట పస్తులు ఉండాల్సిన ఆ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆగస్టు, సెప్టెంబరు నెల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, సమ్మె కాలపు జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు పి వెంకట్రావు, నాగేశ్వరరావు, వర ప్రసాద్, లక్ష్మీ నారాయణ, లక్ష్మణ, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా నరసింహారావు

ప్రజాశక్తి- కశింకోట : తెలుగునాడు జిల్లా ప్రభుత్వ వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా కెఎస్ఆర్‌కెజె.నరసింహారావు (శివ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన్ను తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో పాటు జిల్లాలోని వైద్య సిబ్బంది అభినందించారు. నరసింహారావు తాళ్లపాలెం పిహెచ్‌సిలో హెల్త్ సూపర్వైజర్‌గా పని చేస్తున్నారు. హెల్త్ ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నరసింహారావు తెలిపారు.

రీ సర్వేలో తొలగించిన డి.పట్టా భూములను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : గత వైసిపి ప్రభుత్వ హయాంలో భూముల రీ సర్వే సందర్భంగా ఆర్ఓఆర్ 1బి ఆన్‌లైన్ రికార్డుల నుండి తొలగించిన డి.పట్టా భూములను తిరిగి పునరుద్ధరించాలని మండలంలోని తామరబ్బ పంచాయతీ పల్లపుకోడాబు రైతులు టిడిపి నాయకులతో కలిసి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిటికి దరఖాస్తు చేశారు. ఈ గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 26 మంది రైతులు 50 సంవత్సరాలుగా డి-పారం భూముల్ని సాగు చూస్తూ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. తమ సాగులో ఉన్న డి.పట్టాల భూములను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శెట్టి మంగరాజు, శెట్టి అప్పలకొండ, మొసలి పైడిరాజు, మొసలి తమ్మయ్య, జడ్డేటి రాము, రాజాన కుమార్, కడారి శ్రీను, దెబరి రాజబాబు, తేడా చిన్నారావు, కోసూరి ఈశ్వరరావు, రవికుమార్ పాల్గొన్నారు.

మండుతున్న కూరగాయల ధరలు

- ఘాటెక్కిన ఉల్లి - రూ.100కు చేరిన టమాటా - సామాన్య, మధ్యతరగతి ప్రజల గగ్గోలు

ప్రజాశక్తి -నక్కపల్లి:కూరగాయల ధరలకు రెక్కలు రావడంతో ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు ..అన్నట్లుగా ప్రస్తుత పరిస్థితి ఉంది. కూరగాయల ధరలు అమాంతంగా పెరిగి పోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనే స్థితి లేక గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్లో అన్ని కూరగాయల ధరలు పైపైకి చేరాయి. సామాన్యుడికి అందుబాటులో ఉండే ఉల్లి ఇప్పుడు ఘాటెక్కింది. టమోటా ఠారేకిస్తుంది. ఉల్లి కిలో రూ.60లకు చేరింది. రెండు, మూడు వారాల క్రితం కిలో రూ.40,50 లకు లభించే టమోటా నేడు రూ.100 రూపాయలకు పాకింది. దీంతో టమోటా కొనాలంటే వినియోగదారులు హడలిపోతున్నారు. క్యారెట్ కిలో రూ.60లు, బీట్రూట్ కిలో రూ.60 , బెండ కిలో రూ.60, బీర కిలో రూ.70, బంగాళాదుంపలు కిలో రూ.40, దొండ కిలో రూ. 60, వంకాయలు కిలో రూ.60, క్యాబేజీ కిలో రూ.40, మిర్చి కిలో రూ.50, అల్లం కిలో రూ.80, చిక్కుడు కిలో రూ. 120, క్యారెట్ కిలో రూ. 40ల చొప్పున వ్యాపారులు మార్కెట్ లో విక్రయిస్తున్నారు.

అన్ని రకాల కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో కొనుగోలు చేసుకునేందుకు వినియోగదారులు ముందుకు రావడం లేదు. మార్కెట్ లో ఏ కూరగాయ కొనాలన్నా కిలో రూ.60 లు పై మాటే. ధరలు పైపైకి చేరడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కూరగాయలు కొనేందుకు భయపడుతున్నారు. కూరగాయల ధరలు ఏమిటి ఇలా మండిపోతున్నాయని గుసగుసలాడుకుంటున్నారు. కూరగాయల ధరలకు రెక్కలు రావడంతో పైపైకి సామాన్య, మధ్య తరగతి ప్రజలు తప్పని పరిస్థితుల్లో అర, పావు కేజీ చొప్పున కొనుగోలు చేసుకుంటున్నారు. చాలీచాలనట్టుగా కూరగాయలు కొనుగోలు చేస్తున్నప్పటికీ రూ.500ల పై మాటే ఖర్చు అవుతుందని, అయినప్పటికీ వారం రోజులకు సరిపోలేదని వినియోగదారులు వాపోతున్నారు.

వర్షాలు సమృద్ధిగా పడడంతో కూరగాయల ధరలు కాస్త తగ్గుముఖం పడతాయని భావించినప్పటికీ ధరల్లో ఎటువంటి మార్పు రాలేదు. అడ్డు అదుపు లేకుండా రోజురోజుకు పెరుగుతున్నాయే తప్ప, దిగిరాక పోవడంతో సామాన్య ప్రజలు విలవి లలాడుతున్నారు. కూరగాయల ధరలు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయోనని సామాన్య,మధ్య తరగతి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్

ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించొద్దు

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వివిధ సమస్యలపై పలువురు ఇచ్చిన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని తహసీల్దార్ తిరుమల బాబు తెలిపారు. సోమవారం గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిఆర్‌జిఎస్ సమస్యలను ఆర్ఐ, విలేజ్ సర్వేయర్, వీఆర్వో, టీమ్‌గా ఏర్పడి ఇరు వర్గాల సమక్షంలో సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారం పట్ల అలసత్వం వహించరాదని, ఫిర్యాదుదారులతో మాట్లాడకుండా తప్పుడు సమాచారం, నివేదికలు ఇచ్చినట్లయితే చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా రెవెన్యూ దరఖాస్తులు, వివిధ ధ్రువపత్రాలను సకాలంలో అందజేయడంతో పాటు మ్యూటేషన్ నమోదు తిరస్కరణ పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది విధులకు సకాలంలో హాజరై ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపతహసిల్దార్ రమేష్, ఆర్ఐ ఊర్ధవరావు, పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కోటవురట్ల:బదిలీల ప్రక్రియలో భాగంగా మండలంలోని పలు గ్రామాల కార్యదర్శులు బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ఇచ్చిన సమాచారం మేరకు టీ.జగ్గంపేట గ్రామ కార్యదర్శిగా ఆర్వి విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సంతోషి లక్ష్మి కొయ్యూరు మండలం బదిలీపై వెళ్లారు. పాములపాక కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన స్వామి నాయుడు జికె వీధి మండలం బదిలీపై వెళ్లారు. కొడవటిపూడి కార్యదర్శిగా ఏ.రాజేంద్రప్రసాద్ బాధ్యతలు తీసుకోగా ఇక్కడ పని చేసిన భాగ్యలక్ష్మి రావికమతం బదిలీపై వెళ్లారు. పందూరు గ్రామ కార్యదర్శిగా ఆర్వి సత్యనారాయణ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన జోష్న హుకుంపేట బదిలీపై వెళ్లారు. తంగేడు గ్రామ కార్యదర్శిగా పిఆర్ కృష్ణాంజనేయ బాధ్యతలు స్వీకరించగా ఇక్కడ పనిచేసిన సంతోషి హుకుంపేట బదిలీపై వెళ్లారు. ఎండపల్లి కార్యదర్శిగా పి రవికిరణ్ బదిలీపై వచ్చారు. బికేపల్లి కార్యదర్శిగా మాచిరాజు రఘురాం బదిలీపై వచ్చారు.

గుండెపోటుతో విఆర్ఓ మృతి

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం జడ్.కొత్తపట్నం గ్రామ విఆర్ వో బుంగా శ్రీనివాసరావు గుండె పోటుతో ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. కొత్తకోట గ్రామానికి చెందిన శ్రీనివాసరావు ఆదివారం రాత్రి భోజనం చేసి నిద్రపోతున్న సమయంలో ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు దగ్గరలోవున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్య సిబ్బంది పరీక్షించి నర్సీపట్నం తీసుకువెళ్లాలని సూచించడంతో వెంటనే తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడు శ్రీనివాసరావు గత కొంత కాలంగా మాకవ రపాలెం మండలం కొండలగ్రహారం విఆర్వోగా పని చేస్తూ శనివారం విధుల్లో చేరారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

త్వరలో అందుబాటులోకి ఇసుక

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:ప్రజలందరికీ త్వరలో ఇసుక అందుతుందని మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గబ్బాడ ఇసుక స్టాక్ పాయింట్లో ఐదు కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే గణేష్ చెప్పారని, దీంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు విచారణ జరపాలని అధికారులకు ఆదేశించారన్నారు. విచారణలో నిజాలు బయటపడ్డాయని, రాజమండ్రి ఇసుక రేవులో గాయత్రి 10 ఇసుక పాయింట్ వద్ద నుండి దొంగతనంగా మీ ప్రభుత్వంలో ఇసుకను తీసుకొచ్చి ప్రజలకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని విమర్శించారు. ఈ కుంభకోణం లో మాజీ ఎమ్మెల్యే గణేష్, కాంట్రాక్టర్ కలిసి ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేశారని ఆరోపించారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి 21న శాంతియుత ర్యాలీ, ధర్నా అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. త్వరలోనే ఇసుకను ప్రజలకు స్పీకర్ అయ్యన్న అందుబాటులోకి తీసుకొస్తారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రుత్తల కృష్ణ, పైల గోవిందు, లాలం మురళి, శ్రీకాంత్, రవి వర్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కౌన్సిలర్ మధు

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

పలుచోట్ల గోతుల తవ్వకాలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని చోద్యం వంతెన సమీపంలో ఇసుక అక్రమ తవ్వకాల నిరోధానికి చర్యలు చేపట్టారు. నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆదేశాలతో కృష్ణదేవిపేట ఎస్సై దివ్య, సిబ్బందితో కలిసి ట్రాక్టర్లు, నాటుబళ్ళ వెళ్లకుండా దగ్గరుండి జేసీబీ సాయంతో పలు చోట్ల గోతులు తీయించారు. ఈ గోతులను పూడ్చి ఇసుక తవ్వకాలు జరిపితే కేసులు తప్పవని ఎస్సై దివ్య హెచ్చరించారు.

జెసిబితో తవ్వకాలు చేపడుతున్న పోలీస్



సన్మానిస్తున్న నాయకులు

అధికారులను కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి- చీడికాడ:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, మండల పరిషత్ అధ్యక్షులు జయమ్మ నారాయణమూర్తితో కలిసి మండల స్థాయి అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో నూతనంగా విధుల్లో చేరిన మండల తహసీల్దార్, ఉపతహసిల్దార్‌లతో పాటు మండల పరిషత్తు అభివృద్ధి అధికారులను మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ రాజుబాబు, యూత్ అధ్యక్షుడు స్వామి నాయుడు, కో ఆప్షన్ సభ్యుడు సూర్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు పరవాడ మహేష్, సర్పంచ్ చుక్క అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ చైతన్యలు పాల్గొన్నారు.

ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా వెంకన్న తిరు వీధి సేవ

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యుల ఆధ్వర్యంలో కొండపైన, దిగువున ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను ఆంజనేయ వాహనంపై అధిష్టింపజేసి గ్రామంలో తిరు వీధి సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలాచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

సింహాచలంను అభినందించిన అల్లూరి కలెక్టర్

ప్రజాశక్తి -పాడేరు: డిస్కస్ త్రోలో బంగారు పతకం సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్థి వంతల సింహాచలంను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అభినందించారు. ఇటీవల రాజమండ్రి లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో డిస్కస్ త్రో విభాగంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థి మొదటి స్థానం, షార్ట్ పుట్‌లో మూడవ స్థానం సాధించి బంగారు, రజత పతకాలను పొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాసరావు, కోచ్ జి.మన్మధరావు తో జిల్లా కలెక్టర్‌ను కలిసిన విద్యార్థిని రెండు అథ్లెటిక్ పోటీలలో గెలుపొందినందుకు కలెక్టర్ అభినందిస్తూ, జాతీయ స్థాయిలో కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించి మొదటి స్థానం సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెల17 నుండి 19 వరకు గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న సౌత్ జోన్ నేషనల్ మీట్‌లో సింహాచలం పాల్గొననున్నారు. స్థానిక పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న సింహాచలం స్వగ్రామం ముంచింగిపుట్టు మండలం వలజంగి గ్రామం.

ప్రశంసాపత్రాన్ని ఇస్తున్న కలెక్టర్

పెన్సిల్ ముల్లుపై విమానం(ఇన్‌సెట్‌లో వెంకటేష్)

పెన్సిల్ మొనతో విమానం

-సూక్ష్మ కళాకారుడు వెంకటేష్ ప్రతిభ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత, సూక్ష్మ కళాకారుడు గట్టెం వెంకటేష్ తన సూక్ష్మ కళ ను ప్రదర్శించాడు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డే ను పురస్కరించుకుని పెన్సిల్ మొనతో బుల్లి విమానాన్ని ఆవిష్కరించాడు. పొడవు 18 ఎంఎం, వెడల్పు 8 ఎంఎంలతో మూడు గంటల సమయంలో పెన్సిల్ ముల్లుపై విమానం చెక్కినట్లు వెంకటేష్ తెలిపాడు. పలు పర్వదినాల్లో వెంకటేష్ పెన్సిల్ ముల్లుతో పలు అద్భుత కళాఖండాలు ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కాలిఫోర్నియా (యూఎస్ఏ)లో వెంకటేష్ ఉద్యోగం రీత్యా ఉంటున్నాడు.

నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు కిరణ్ ఎంపిక

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీ చెందిన మచ్చ కిరణ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్స్ నేషనల్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్లో సింగిల్స్ విభాగంలో ఐదు రౌండ్లు గెలిచి నేషనల్‌కు పోటీలకు ఎంపిక అయ్యాడు. విశాఖ పట్నం లోని కిరణ్ అకాడ మీలో ప్రాక్టీస్ చేస్తున్నాడని కిరణ్ కుటుంబ సభ్యులు సోమవారం విలేకరులకు తెలియజేశారు.

సత్కరిస్తున్న నాయకులు

అధికారులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-గొలుగొండ:బదిలీపై వెళుతున్న గొలుగొండ మండలం ఏటిగైరంపేట పంచాయతీ కార్యదర్శి అప్పారావు, వీఆర్వో దారబాబులకు సోమవారం సచివాలయ సిబ్బంది, సర్పంచ్ సన్మానం చేశారు. శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నక్కపల్లి:తహసీల్దార్ నరసింహమూర్తిని టిడిపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం నుండి నరసింహమూర్తి నక్కపల్లి బదిలీపై వచ్చి ఇటీవల తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు సోమవారం టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వైబోయిన రమణ, పిక్కి శ్రీనివాసరావు, అప్పలరాజు, దార్ల కృష్ణ, గంగరాజు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని...

గ్రామ, వార్డు వాలంటీర్ల నిరసన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:గ్రామ,వార్డు వాలంటరీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.జగదీష్ మీడియాతో మాట్లాడుతూ, గ్రామ, వార్డు వాలంటరీ సమస్యలు పరిష్కరించాలని, వాలంటరీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 4 నెలలుగా బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. రాజీనామా చేసిన వారిని తిరిగి కొనసాగించాలని, ఎన్నికల హామీ ప్రకారం రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు.

మాట్లాడుతున్న వాలంటీర్లు

శారదా పీఠం భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-విశాఖకలెక్టరేట్:శారదా పీఠం పేరుతో స్వరూపానందేంద్ర సరస్వతి (ఎస్.ఎస్.పాల్) భూ అక్రమాలకు పాల్పడుతున్నారని, శారదా పీఠం ప్రవేశ ద్వారం ఎదుట ఉన్న పబ్లిక్ రోడ్డును తన ఆదినంలోకి తీసుకున్నారని, ఫలితంగా ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి రామ్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ పీఠాధిపతి వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా మారి ఇష్టనుసారంగా వ్యవహరించారన్నారు.ఈ క్రమంలోనే భీమిలిలో 15 ఎకరాల భూమి కూడా సొంతం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో శారదా పీఠానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు వచ్చేవని, ఆ నిధులతో దేవి శరన్నవరాత్రులతో పాటు వివిధ కార్యకలాపాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేవారన్నారు. ఇదే క్రమంలో ఎస్.ఎస్.పాల్ భూ ఆక్రమణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కోడే బాబురావు తదితరులు ఉన్నారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న బివి రామ్

పాఠశాలను సందర్శిస్తున్న బృందం సభ్యులు

డిఎల్ పురంలో రాష్ట్ర బృందం పర్యటన

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని డిఎల్ పురం గ్రామంలో రాష్ట్ర కమిటీ బృందం పర్యటించింది. డిఎల్ పురం గ్రామం చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్‌గా ఎంపికై నేషనల్ అవార్డుకు నామినేట్ అయ్యింది. ఈ మేరకు సోమవారం స్టేట్ కమిషనర్ కార్యాలయ బృందం సభ్యులు గ్రామంలో పర్యటించారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాలను సందర్శించారు. వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, సర్పంచ్ కృష్ణ, ఎంపిటిసి సభ్యులు కనకారావు, నాయకులు లక్ష్మణరావు, చంద్రరావు, ఎంఈఓ లు నరేష్ ,నూకరాజు, పంచాయతీ కార్యదర్శి నరసింహరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కెజిహెచ్‌లో సుభోజన కౌంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్: కెజిహెచ్ లో హరే కృష్ణ మూవ్ మెంట్ టచ్ స్టోన్ చారిటీస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన భోజనం సౌకర్యం కౌంటర్‌ను సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, రోగులు, వారి సహాయకుల సౌకర్యార్థం హరే కృష్ణ మూమెంట్ వారు ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. కెజిహెచ్ లో నూతన భవనాలతో పాటు మరిన్ని సేవలు అందించుటకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సూచన మేరకు వెంకటపతి రాజు రూ.10 వేల చెక్‌ను నిర్వాహకులకు ఎమ్మెల్యే ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు, స్థానిక కార్పొరేటర్ అప్పలరత్న, కూటమి నేతలు శివ ప్రసాద్ రెడ్డి, యజ్ఞశ్రీ ,సిఎం రమణ, గాయత్రి,జోగి రాజు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖ - శ్రీకాకుళం రోడ్డు మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దసరా పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు, పైడితల్లమ్మ సిరిమాను ఉత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని విశాఖపట్నం - శ్రీకాకుళం రోడ్ - విశాఖపట్నం మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది.

ఈ క్రమంలో 08529 విశాఖపట్నం - శ్రీకాకుళం రోడ్ స్పెషల్ రైలు అక్టోబర్ 10 నుంచి 16 వరకు ఉదయం 10.00 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి 12.30 గంటలకు శ్రీకాకుళం రోడ్డుకు చేరుకుంటుంది. 08530 శ్రీకాకుళం రోడ్ - విశాఖపట్నం స్పెషల్ రైలు అక్టోబర్ 10 నుండి 16 వరకు మధ్యాహ్నం 13:30 గంటలకు శ్రీకాకుళం రోడ్డులో బయలుదేరి మధ్యాహ్నం 15.55 గంటలకు విశాఖ చేరుకుంటుంది.

ఈ ప్రత్యేక రైళ్లు విశాఖపట్నం - శ్రీకాకుళం రోడ్ స్టేషన్ల మధ్య సింహాచలం, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగుతాయి.

బాల కార్మికునితో పనిచేయిస్తున్న

యజమానిపై కేసు నమోదు

మాట్లాడుతున్న సహాక కార్మికశాఖ అధికారి సూర్యనారాయణ

ప్రజాశక్తి -కొత్తకోట: ఆపరేషన్ స్వేఛ కార్యక్రమం లో భాగంగా రావికమతంలో చోడవరం సహాయ కార్మికశాఖ అధికారి, పోలీస్, ఐసిడియస్ సిబ్బంది, సీడ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు సోమవారం మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక ఫ్రూట్ షాప్ లో బాల కార్మికుడుతో పనిచేయిస్తున్న యజమాని పై కేసు నమోదు చేసినట్లు సహాయ కార్మిక శాఖ అధికారి సూర్యనారాయణ తెలిపారు.18 సంవత్సరాలలోపు బాల బాలికలతో దుకాణాలు, సంస్థలలో పనులు చేయించ డం చట్టరీత్యా నేరమన్నారు.పనులు చేయించుకుంటే చట్ట పరమైన చర్యలు..తీసుకుంటామన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావికమతం ఎస్సై రఘువర్మ, ఏఎస్సై అప్పారావు, ఐసిడియస్ సూపర్వైజర్ సరోజిని, సీడ్ సంస్థ ప్రతినిధి కనక మహలక్ష్మి పాల్గొన్నారు.

రైల్వే బాక్సింగ్ ఛాంపియన్ షిప్ విజేత ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇటీవల ముగిసిన ఆల్ ఇండియా ఇంటర్ రైల్వే బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో ఈస్ట్ కోస్ట్ రైల్వే అద్భుత ప్రదర్శన కనబరిచి నాలుగు ప్రతిష్టాత్మక పతకాలు గెలుచుకుంది. పురుషుల జట్టు రెండు రజత పతకాలు సాధించగా, మహిళల జట్టు ఒక రజతం, ఒక కాంస్య పతకం సాధించి జాతీయ వేదికపై ప్రతిభ చాటింది. ఈ విషయాన్ని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ సోమవారం మీడియాకు తెలిపారు. అంతేకాకుండా వారి ప్రతిభకు తార్కాణంగా పురుషుల జట్టు నుంచి ముగ్గురు, మహిళల జట్టు నుంచి ముగ్గురు మొత్తం ఆరుగురు క్రీడాకారులు జాతీయ బాక్సింగ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించడానికి ఎంపిక అయ్యారని తెలిపారు.

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చే ప్రజా వినతులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని, అవసరమైతే ప్రజలతో నేరుగా మాట్లాడాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కేసులు రీ-ఓపెన్ కావడానికి వీలులేదన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్ణీత గడువులో ఆడిట్ నిర్వహించుకోవాలని, సమీక్షించుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో పాల్గొన్న ఆయన వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. కోర్టు కేసులు, పిజిఆర్ఎస్, ఇంటర్ డిపార్టుమెంటల్ అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి నిమిషంలో కాకుండా ముందు నుంచే ప్రజా ఫిర్యాదులపై స్పందించాలని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు గ్రీవెన్స్ డే నాడు తప్పకుండా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, ప్రజల నుంచి వినతులు స్వీకరించి మండల స్థాయిలోనే పరిష్కరించాలని ఆదేశించారు. సిఎంఒలో నమోదు అయ్యే ఫిర్యాదులపై కూడా నిర్ణీత కాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖల పరిధిలో నమోదైన కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.